# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 15, మే 2025 | 16 పేజీలు





# మ్యాంగో మార్కెట్‌లో ఇష్టారాజ్యం

## కరువైన పర్యవేక్షణ..

2లో..

- కొందరి మామిడి కమిషన్ ఏజెంట్లుదే హవా
- మార్కెట్ మందార మామిడి వాహనాల జామ్
- మామిడికాయ వాహనాలు లోపలికి వెళ్లలేని వైనం
- గంటల తరబడి రైతుల ఇబ్బందులు
- రోడ్డుపై ధర్నా చేసిన కొందరు కమిషన్ ఏజెంట్లు
- రైతుల వద్ద నుండి 35 శాతం వరకు దోపిడి
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు, కొందరు కమిషన్ ఏజెంట్లు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: అరుగాలం శ్రమించి పండించిన మామిడికాయను అమ్మ కానికి మామిడి మార్కెట్ కు తీసుకువస్తే కమిషన్ ఏజెంట్ల మోసాలకు నష్టపోవడంతో పాటు, మార్కెట్లో అధికారుల పర్యవేక్షణ కరువై జరుగుతున్న అన్యాయాన్ని నియంత్రించడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని రైతులు, కొందరు కమిషన్ ఏజెంట్లు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మామిడి మార్కెట్లో కొందరు కమిషన్ ఏజెంట్లు ఇస్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ మామిడిస్ లోడుతో వచ్చిన వాహనాలను గేటు ముందర నిలుపుతూ ట్రాఫిక్ జామ్ చేస్తున్నారని అంతే కాకుండా రైతుల వద్ద నుండి సుమారు 35 శాతం వరకు మామిడికాయ కొనుగోలులో గోల్మాల్ చేస్తున్నారని కొందరు మామిడికాయ కమిషన్ ఏజెంట్లు మంగళవారం అర్ధరాత్రి రోడ్డుపై బైఠాయించి అన్యాయాన్ని అరికట్టాలని ధర్నా నిర్వహించారు.

# వరంగల్‌లో మెరిసిన ప్రపంచ సుందరీమణులు

## తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా కట్టుబొట్టు...

## బతుకమ్మ ఆడిన సుందరీమణులు...

## స్వాగతం పలికిన వరంగల్, హన్మకొండ కలెక్టర్లు, సిపి



వివరాలు2లో..

## అందగత్తెల రాకతో మెరిసిన రామప్ప...





2 లో..

కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి కోసం

# పోటాపోటీ..

## రేసులో ఏడుగురు..

కష్ట కాలంలో పార్టీకి పనిచేసిన వారికి పదవి కట్టబెట్టాలని సీనియర్లు పట్టు..


ఇప్పటికే మండలంలో నాలుగు నుండి ఐదు వర్గాలు

పార్టీ అధినాయకుల ఆశీస్సులు ఉన్నాయి పదవి మాకే వస్తుందని రేసులో ఉన్నవారు ప్రచారం..

అయోమయంలో మండల కాంగ్రెస్ శ్రేణులు..




# మ్యాంగో మార్కెట్‌లో ఇష్టారాజ్యం



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలోని నిజాంబాద్ రోడ్డులో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ మా మీడి మార్కెట్ ఉత్తర తెలంగాణలో మామిడికాయ క్రయ విక్రయాలకు పేరుగాంచింది.కాగా జగిత్యాల జిల్లాలో లో జగిత్యాల కోరుట్ల మెట్టుపల్లి రాయికల్, ధర్మపురి ఐదు మున్సి పాలిటీలతోపాటు 20 మండలాలు ఉన్నాయి. కాగా జగిత్యాల జిల్లాలో సుమారు 37వేల ఎకరాల పైన మామిడి తోటలు రైతులు సాగు చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుండి మామిడికాయ మార్కెట్ కు తెచ్చి అమ్మకాలు జరుపుకుంటారు. కాగా మ్యాంగో మార్కెట్లో 80 వరకు లైసెన్స్ దుకాణాలు ఉండగా సుమారు 45 నుండి 50 వరకు కమిషన్ ఏజెంట్లు లైసెన్సు లు రేనివల్ చేసుకున్నారు.కాగా ఇందులో కమిషన్ ఏజెంట్లు తో పాటు దళారులు , కొందరు ఇష్టం వచ్చినట్లు రైతులను మోసం చేయడంతో పాటు ఏఎంసి సిబ్బందిని, అధికారులను మోసం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.కాగా మొదటి నుండి మార్కెట్లో రైతులను కమిషన్ ఏజెంట్లు అన్ని విధాల మోసం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు మొదట కాయ అమ్మడానికి మార్కెటు వచ్చి కొన్ని మామిడికాయలు కమిషన్ ఏజెంట్ల కు చూపెట్టి ధర నిర్ణయించుకొని వెళ్లి మామిడికాయ కోసుకొని ట్రాక్టర్లలో మార్కెట్కు వచ్చినాక రాత్రి ఏడు నుండి తొమ్మిది వరకు వారి షాప్ ల వద్దనే ఉంచుకొని రాత్రి పది తర్వాత కాయ సరిగా లేదు అని చిన్నగా ఉన్నదని తక్కువ రేటు పెట్టడం తో రైతులు ఆ సమయంలో ఎటుపోవాలా తోచక తక్కువ రేటుకే కమిషన్ ఏజెంట్లు అమ్మి వేస్తున్నారు. ఇలా కొందరు కమిషన్ ఏజెంట్లు రైతులు 35 శాతం వరకు మామిడికాయ అమ్మకాలలో రైతులను మోసం చేస్తున్నారుఅంతేకాకుండా చిన్న కాయ పెద్ద కాయ అంటూ 10 శాతం త రుగు తీసివేయడం, ఒక ట్రాక్టర్ మామిడికాయకు ఒక క్వింటాలు తరుగు తీయడం, 4 శాతం క్యాష్ కటింగ్ బదులు 10 శాత క్యాష్ కట్టింగ్ తీసివేయడం , డబ్బులు అదే రోజైతే ఒక రేటు వారం, 15 రోజులకి ఇస్తే మరో రేటు పెట్టడం, తక్ పట్టి పైన కాకుండా తెల్ల కాగితం పైనే మామిడికాయ ఎన్ని క్వింటాళ్లు రేటు , హమాలి తదితర వాటిని రాసి ఇవ్వడం ఇంత జరిగినా సంబంధిత అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహ రిస్తున్నారని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మ్యాంగో మార్కెట్లో ఇంత మోసాలు జరుగుతున్న సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని రైతులు కంట కన్నీరు పెడుతున్నారు. అంతేకాకుండా మ్యాంగో మార్కెట్లో సుమారు 3 నుండి 5 షాపులకు చెందిన కమిషన్ ఏజెంట్లు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ రైతుల వద్ద నుండి 30 నుండి 35 శాతం అదనంగా మామిడికాయ కొనుగోలులో మోసం చేస్తున్నారని కొందరు కమిషన్ ఏజెంట్లు తెలుపుతున్నారు.అంతేకాకుండా సాయంత్రం ఏడు నుండి మార్కెటుకు మామిడికాయతో వచ్చే వాహనాలు లోనికి రాకుండా గేటు ముంగటే వాహనాలను జామ్ చేయడంతో గంటల తరబడి మామిడికాయ లోడుతో అక్కడ నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్ లోనికి వచ్చిన వాహనాలు ఒకే చోట ఉండి లోపలికి పోకపోవడం సంబంధిత అధికారులు పర్యవేక్షించకపోవడం ఏఎంసి సిబ్బంది ఈ ప్రాంతానికి రావడం లేదని మామిడి రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మామిడి మార్కెట్లో సంబంధిత అధికారులు పర్యవేక్షణ కరువైందని రైతులను మోసం చేస్తున్న నియంత్రించడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మామిడి మార్కెట్లో ఇంత దోపిడీ అన్యాయం జరుగుతున్న సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారు తెలియడం లేదని కొందరు కమిషన్ ఏజెంట్లు,దళారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడంతో మిగతా కమిషన్ ఏజెంట్ల కు చెడ్డ పేరు వస్తుందని సంబంధిత అధికారులు పరిశీలించి ఇష్టం వచ్చినట్లు మోసం చేస్తున్నా వారిని కట్టడి చేయాలని కొందరు మామిడి కమిషన్ ఏజెంట్లు దళారులు పేర్కొంటున్నారు.ఇలానే కొనసాగితే జగిత్యాల మ్యాంగో మార్కెట్ కు మామిడికాయ అమ్మకాలకు ఇతర ప్రాంతాల నుండి రైతులు రావడం కష్టంగా ఉంటుందని ఈ దోపిడీని అరికట్టాలని మ్యాంగో మార్కెటుకు చెడ్డపేరు తేవద్దని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మామిడి మార్కెట్లో జరుగుతున్న వ్యవహారం, దోపిడీ, మామిడి రైతులను కొనుగోలులో మోసం చేయడం కొందరు మామిడి కమిషన్ ఏజెంట్లు మార్కెట్లో ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడం, వెంటనే అరికట్టాలని మామిడి రైతుల తో పాటు కొందరు మామిడి కమిషన్ ఏజెంట్లు, పేర్కొంటున్నారు.

## వరంగల్‌లో మెరిసిన ప్రపంచ సుందరీమణులు....

### తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా కట్టుబొట్టు...

### బతుకమ్మ ఆడిన సుందరిమణులు...

### స్వాగతం పలికిన వరంగల్, హన్మకొండ కలెక్టర్లు, సిపి





హన్మకొండ బ్యూరో.ప్రభాత వార్త.మే 14.

వరంగల్ నగరంలో ప్రపంచ సుందరీమణులు బుధవారం తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా కట్టు బొట్టుతో మెరిశారు. సాయత్రం 5గంటలకు హన్మకొండ హరిత కాకతీయకు వివిధ దేశాల ప్రపంచ సుందరీమణులు చేరుకున్నారు. ముందుగా హరిత కాకతీయ ప్రాంగణంలో స్థానిక మహిళలతో బతుకమ్మ ఆట పాట పాడుతూ సందడి చేశారు. హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే ఇతర అధికారులు స్వాగతం పలికారు. టూరిజంశాఖ ఏర్పాటు చేసిన బస్సుల్లో హరిత కాకతీయ హోటల్ నుంచి వెయ్యి స్తంభాల ఆలయం చేరుకున్నారు. అక్కడ అధికారులు రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికారు. అక్కడ ఉన్న మీడియాకు సుందరి మణులు చేతులు ఊపుతూ దేవాలయ ప్రాంగణంలోకి వచ్చారు. ముందుగా దేవాలయంలోకి వెళ్ళే ముందు అక్కడ ఏర్పాటు చేసిన నీటితో సుందరి మణులు స్వయంగా కాళ్ళు కడుక్కొని తుడుచుకొన్నారు. పిదప టూరిజం శాఖ అధికారి వెయ్యి స్తంభాల ఆలయం ప్రాముఖ్యత,దేవాలయం చరిత్ర సుందరి మణులకు వివరించారు.అతడు చెప్పిన దేవాలయ నిర్మాణం, చరిత్ర సుందరి మణులు ఆసక్తిగా విన్నారు. దేవాలయ విశిష్టత విన్న తర్వాత ఆలయంలోకి వెళ్ళారు. ఆలయ ప్రధాన అర్చకులు సుందరి మణుల కు ప్రత్యేక పూజలు నిర్వహిచ్చారు. అనంతరం మంత్రోత్స వాలతో ఆశీర్వచనం చేసారు. అక్కడి నుండి వరంగల్‌లోని వరంగల్ కోటకు వెళ్ళారు

## సాంప్రదాయంగా చీరలు కట్టి.. నుదుటన తిలకం దిద్ది

జిల్లా సందర్శనకు వచ్చిన వివిధ దేశాల సుందరీమణులకు ఘన స్వాగతంహోటల్ హరిత కాకతీయ వద్ద సాంప్రదాయ బతుకమ్మ, సంగీత వాయిద్యాలతో సుందరీమణులకు ఆత్మీయ స్వాగతంవరంగల్ నగర సందర్శనకు వచ్చిన 20దేశాల సుందరీమణులుభారతీయ సాంప్రదాయ చీరకట్టులో వేయి స్తంభాల దేవాలయానికి వచ్చిన సుందరీమణులువివిధ దేశాల సుందరీమణుల రాకతో ప్రత్యేక సందడిఆనాటి కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం, వరంగల్ లోని చారిత్రక వేయిస్తంభాల దేవాలయం, వరంగల్ కోటను సందర్శించేందుకు హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు బుధవారం సాయంత్రం హనుమకొండ కు చేరుకున్నారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక బస్సు లో విశ్వ సుందరి పోటీల్లో పాల్గొంటున్న సుందరి మణులు హనుమకొండ లోని టూరిజం హోటల్ హరిత కాకతీయ కు సాయంత్రం 4:35 గంటలకు చేరుకోగా పూలమాలలు వేసి వారిపై పూలు చల్లి హోటల్ వద్ద ఘన స్వాగతం పలికారు. హనుమకొండకు చేరుకున్న అర్జెంటీనా, బ్రెజిల్, బొలివియా, కెనడా, చిలీ, కొలంబియా, ఈక్వెడార్, ఎల్ సాల్వేడార్, గ్వాటెమాల, హైతీ, హోండూరస్, మెక్సికో, నికరాగ్వా, పరాగ్వే, పనామా, పెరూ, అమెరికా, సూరి నామ్, వెనుజుల, బెలిజ్ దేశాలకు చెందిన సుందరీమ ణులకు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు, సంప్రదాయ డోలు వాయిద్యాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. హరిత కాకతీయ నుండి భారతీయ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు వేయి స్తంభాల దేవాలయానికి బయలుదేరారు.

హనుమ కొండ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం వద్ద వివిధ దేశాల సుందరీమణులకు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికిన మహిళలు.ఆలయ ప్రవేశ మార్గం వద్ద సుందరీమణులకు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆలయ ఆవరణలో ఉన్న కోనేరు ను పరిశీలించారు. వేయి స్తంభాల దేవాలయం ప్రాశస్త్యాన్ని వివరించే శిలా శాసనాన్ని పరిశీలించిన సుందరీమణులు. శిలా శాసనంలో ఉన్న ఆలయ చరిత్ర ని వివరించిన గైడ్. ఆలయం ఆవరణలో ఉన్న నంది విగ్రహం వద్ద ఫోటో షూట్‌లో సుందరీమణులు పాల్గొన్నారు. అనంతరం కల్యాణ మంటపాన్ని దర్శించారు. అనంతరం ప్రధాన ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన సుందరీమణులు. లేజర్ కాంతులతో దేదీప్యమానంగా వెలుగులతో ఉన్న ఆలయ పరిసరాలను సుందరీమణులు ఆసక్తిగా తిలకించారు. ఆలయం వద్ద ఫోటోలు దిగారు.

### కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి కోసం

# పోటాపోటీ..

## రేసులో ఏడుగురు..

**కష్ట కాలంలో పార్టీకి పనిచేసిన వారికి పదవి కట్టబెట్టాలని సీనియర్లు పట్టు..**

**ఇప్పటికే మండలంలో నాలుగు నుండి ఐదు వర్గాలు.**

**పార్టీ అధినాయకుల ఆశీస్సులు ఉన్నాయి పదవి మాకే వస్తుందని రేసులో ఉన్నవారు ప్రచారం..**

**అయోమయంలో మండల కాంగ్రెస్ శ్రేణులు..**

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త :** తంగళ్ళపల్లి మండల అధ్యక్ష పదవి కోసం తీవ్ర పోటీ నెలకొంది.మండల అధ్యక్ష పదవి కోసం ఏడుగురు పోటీ పడుతున్నారు.కీలక పదవి కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.అధ్యక్ష పదవి కోసం నాయకులకు,కార్యకర్తలకు ఫోన్లు చేస్తూ మాకు సపోర్ట్ చేయాలని పార్టీ అధినాయకుల ఆశీస్సులు ఉన్నాయని ప్రచారం చేస్తున్నారు.ఒకవైపు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నూతన మండల అధ్యక్షులు గా ఎన్నిక కావాలంటే 2017 వ సంవత్సరం నుండి పని చేసిన వారికే మండల కాంగ్రెస్,బ్లాక్ కాంగ్రెస్ పదవులు వస్తాయని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారు.కానీ తంగళ్ళపల్లి లో మాత్రం పరిస్థితి వేరేలా ఉంది.ప్రస్తుతం జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న మునిగల రాజు,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న గుగ్గిల శ్రీకాంత్ తో పాటు కటకం రాజశేఖర్,సత్తు శ్రీనివాస్ రెడ్డి,మచ్చ శ్రీనివాస్,ఆసరి బాలరాజు యాదవ్,చుక్క శేఖర్ లు మండల అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు.మండల అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందోనని మండల ప్రజలు,పార్టీ నాయకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు... కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వాళ్లకు పార్టీ పెద్దలు అవకాశం కల్పించాలి....కష్ట కాలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసినం.అక్రమ కేసులు పెట్టుకున్నాం.జైలు పాలయ్యము.ఇండ్లపై పోలీసులు దాడులు చేసిన వెనకడుగు వేయకుండా పార్టీని అంటిపెట్టుకుని ఉన్నాం.అవమానాలు భరించాం.క్రమశిక్షణతో పార్టీ కోసం పని చేసాం అని కష్ట కాలంలో పార్టీకి పని చేసిన వాళ్ళ మాట. లాబీయింగ్ చేసే వాళ్లకు పదవి ఇస్తే భవిష్యత్తులో పార్టీ మనుగడ కష్టతరమనే చర్చ పార్టీలో,మండలంలో గంటాపథంగా వినిపిస్తుంది.పార్టీ నాయకులు,కార్యకర్తలు,అధికారులు,ప్రజలను సమన్వ యం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసే వారిని పరిగణలోకి తీసుకొని పార్టీ పరిశీలకులు,అధినాయకులు అవకాశం కల్పించాలి అని పార్టీ శ్రేణులు కోరుతున్నారు.అధ్యక్ష పదవి పై ఉత్కంఠ నెలకొంది.అధ్యక్ష పదవి ఎవరికి వస్తుందో వేచి చూడాల్సిందే..

# గతం కంటే వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గతం కంటే ఎన్నో రెట్లు వేగవంతంగా రైతుల పండిరచిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా వడ్ల కొనుగోలు జరుగుతుందని, రైతులు పండిరచిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ మే 13 నాటికి 202223లో 11 వేల 26 మంది రైతుల నుంచి 88 వేల 930 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 11 శాతం చెల్లింపులు, 2023 24లో 28 వే!!ల 427 మంది రైతుల నుంచి 2 లక్షల 11 వేల 449!! మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 72 శాతం చెల్లింపులు చేయగా, ప్రస్తుత సంవత్సరం 29 వేల 206 మంది రైతుల నుంచి 2 లక్షల 18 వేల 392 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి 82శాతం చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. మే 13 నాటికి గతం కంటే ఎన్నో రెట్లు అధికంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యంలో రైతులకు వడ్ల డబ్బులు సకాలంలో చెల్లిస్తున్నామని తెలిపారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షి ంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు ప!!ట్ల రైతులు అనవసర ఆందోళనలకు గురి చేయవద్దని, ప్రభుత్వం చివరి గింజ వరకు ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం సేకరించి మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# దేశ వ్యాప్త సమ్మెను మున్సిపల్ కార్మికులు విజయవంతం చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త: ఈ నెల 20న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెను రామగుండం మున్సిపల్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో మున్సిపల్ కార్మికులను కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 4 సంవత్సరాల క్రితం పెట్టుబడిదారుల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం పార్లమెంట్‌లో 4 లేబర్ కోడ్లను ఆమోదించిందని, దీంతో దేశంలోని కార్మిక వర్గం వాటిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతోపాటు అనేక ఆందోళన పోరాటాలతో ప్రతిఘటించడంతో లేబర్ కోడ్లను అమలు చేయలేక పోయిందని అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ వారి కోసం మళ్లీ లేబర్ కోడ్లను అమలు చేయడానికి సన్నాహాలు చేస్తుందని, 100 సంవత్సరాలు పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 29 లేబర్ చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయడంతోపాటుగా కనీస వేతనం 26వేలుగా నిర్ణయించాలని, కాంట్రాక్టు విధానం రద్దుచేసి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని, ఈఎస్ఐ, బోనస్ చట్టాల వేతన సీలింగ్ పరిమితిని పెంచాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చాయని, రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటి నాగభూషణం, రంగు శ్రీనివాస్, లక్ష్మణ్, లక్ష్మి తదితరులున్నారు.

# రామగుండం పారిశ్రామిక ప్రాంత కార్మిక వర్గమంతా సమ్మెను జయప్రదం చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 20న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెలో రామగుండం పారిశ్రామిక ప్రాంత కార్మిక వర్గమంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. రామగుండం అంబేద్కర్ సెంటర్‌లో సిఐటియు, హమాలీ సంఘం ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నదని, వందేళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి ఈ లేబర్ కోడ్లను తీసుకువస్తున్నారని అన్నారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే ఈ చట్టాలను రద్దు చేయాలని, మేడే స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 12 గంటలు చేసే ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని, సామాజిక భద్రతా పథకాలను నీరుగార్చడానికి నిధులు తగ్గిస్తున్నదని, కార్మిక సంఘాలు ఏర్పాటు చేయకుండా చట్టాలను కఠినతరం చేస్తున్నదని అన్నారు. కార్మికులు పని స్థలాలలో గేట్ మీటింగ్‌లు పెట్టుకోవడానికి కూడా అవకాశం లేకుండా ఈ చట్టాలు నిషేధిస్తున్నాయనని, సమ్మె చేస్తే క్రిమినల్ చట్టాల కింద కేసులు పెట్టే విధంగా తయారుచేసారని, ఈపిఎఫ్, ఈఎస్ఐ, ఈడిఎల్ఐ లాంటి సంక్షేమ స్కీంలకు యాజమాన్యాలు చెల్లించాల్సి న బకాయిలపై 25శాతం పీనల్ వడ్డీని ఒక్క శాతానికి తగ్గించి యాజమానులకు మేలు చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా కనీస వేతనాలను 26 వేలుగా నిర్ణయించాలని తదితర డిమాండ్ల కోసం ఈ నెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను చేయనున్నట్లు, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని సంఘటిత, అసంఘటిత కార్మికులు, హమాలీలు, షాప్ గుమస్తాలు, రైల్వే కార్మికులు, అంగన్వాడీ, ఆశ, మున్సిపల్ రంగాలలో పనిచేస్తున్న యావత్ కార్మిక వర్గం ఈ సమ్మెలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, హమాలీ సంఘం నాయకులు ఎల్లయ్య, పోచం, వెంకటేష్, సతీష్ తదితరులున్నారు.

# క్యాన్సర్ తో కారోబార్ మృతి
## గ్రామంలో విషాదఛాయలు



చందుర్తి మే 14 ప్రభాతవాం: చందుర్తి మండలం మూదపల్లి గ్రామ పంచాయతీ కరోబార్ కొమ్ము చరణ్ రాజ్(38) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందారు, హైదరాబాదులో చికిత్స పొందుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందాడు.గత కొన్నేళ్లుగా గ్రామపంచాయతీ కార్యా లయంలో విధులు నిర్వర్తిస్తున్న చరణ్ రాజు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి.నిరుపేద కుటుంబానికి చెందిన చరణ్ రాజ్ కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.మృతుడికి భార్య కల్పన, కుమారుడు అభినవ్ ఉన్నారు. గత సంవత్సరం నుండి క్యాన్సర్ తో బాధపడగా సుమారు 8 లక్షల వరకు ఖర్చయినా ఫలితం శూన్యమైంది.

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన
## మండల వ్యవసాయాధికారి

గోదావరిఖని, ప్రభాతవార్త:



మంగళవారం రాత్రి కురిసిన వర్షాలకు అంత ర్గాం మండలంలోని లింగాపూర్, రాయ దండి, పెద్దంపేట, గోలి వాడ, ఎల్లంపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యంను మండల వ్యవసాయాధికారి కె.సతీష్ ఎఇఒ హరీష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు మండల వ్యవసాయాధికారి కె.సతీష్ పలు సూచనలు చేశారు. తడిసిన ధాన్యం మొలకెత్తకుండా ధాన్యంపై ఉప్పు పొడిని చల్లాలని కె.సతీష్ సూచించారు

## నేరాలు-దారుణాలు



# ధాన్యం కుప్పలకు ఢీకొని
## ఒకరు మృతి ... మరొకరికి తీవ్ర గాయాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ధాన్యపు కుప్పలకు ఢీకొని ఒకరు మృతి చెంది, మరొక్కరికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారము గంభీరావుపేట మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ఎస్ ఏ ఖలీల్ (45) మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన బాలసంత శేఖర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఇరువురు ద్విచక్ర వాహనంపై లింగన్నపేట గ్రామానికి వెళ్లి తిరిగి మల్లారెడ్డిపేటకు వస్తుండగా ఈ ప్రమాదం సంభవిం చింది. ప్రమాదవశాత్తు రోడ్డుపై దాన్యం కుప్పలకు ఢీకొట్టడంతో ఖలీల్ కు తీవ్ర గాయాలై ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్ర గాయాలైన శేఖర్‌ను 108 వాహనంలో సిరిసిల్ల ప్రభు త్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. బాధిత కుటుంబాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రేమానందం తెలిపారు.

# ప్రమాదవశాత్తు రైలు కింద పడి వ్యక్తి మృతి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సొన్భద్ర జిల్లా పిపరి గ్రామస్తుడు అయిన రామశంకర్ (45) అనే వ్యక్తి మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందాడు. రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారావు తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం... కూలి పనిచేయడానికి చెన్నైకి వెళ్ళుటకు గాను మీర్జాపూర్ రైల్వే స్టేషన్‌లో సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ఎక్కి గ్రామస్తులు అయిన మోహన్, విజయకుమార్‌లతో కలిసి ప్రయాణం చేస్తుండగా మార్గమధ్యలో జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ – జమ్మికుంట రైల్వేస్టేషన్‌ల మధ్య సైదాబాద్ గ్రామానికి సమీపంలో ట్రైన్ నుండి ప్రమాదావశాత్తు కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. విషయం అతని కుటుంబ సభ్యులకు తెలియపరిచి శవాన్ని హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించి మార్చురిలో భద్రపరిచినట్లు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కొడుకులు కలరు. జి. తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వేర్వేరు కారణాలతో ఇరువురి మృతి

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రానికి చెందిన రేపాల ప్రశాంత్ (27) సోమవారం రాత్రి ఆర్థిక సమస్యలతో తాగుడుకు బానిసై మానసిక ఒత్తిడికి గురై పురుగుల మందు త్రాగగా గమనించి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు శిక్షణ ఎస్ఐ సాయికృష్ణ తెలిపారు. ఇదిలా ఉండగా గత నాలుగు రోజుల క్రితం మామిడాలపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి మనమ్మని అదే గ్రామ సమీపంలో రోడ్ పై ఆరబోసిన వరి ధాన్యం వద్ద ఉండగా లారీ ఢీకొట్టడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతురాలికి భర్త సమ్మిరెడ్డి, కుమారులు కలరు.

# భారీగా పిడిఎఫ్ సన్న బియ్యం పట్టివేత

ధర్మారం ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలో ని ఎర్రగుంట పల్లి వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ సన్నబియ్యాన్ని పట్టుకున్న జిల్లా పౌర శాఖ అధికారులు సమాచారం ప్రకారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట్ నుండి హనుమకొండ జిల్లా పరకాల కు తరలిస్తున్నట్లు సమాచార ప్రకారం లారీ నెంబర్ ఏపీ 31 టి సి 0329 గల లారీలో బస్తాలు 439 క్వింటాళ్ల 211:50 స్వాధీనం చేసుకున్న బియ్యం ధర సుమారు 824,850 విలువ గల అక్రమంగా తరలిస్తున్న సన్న బియ్యాన్ని సీజ్ చేసి లారీ తో పాటు డ్రైవర్ను పోలీసులకు అప్పగించిన జిల్లా సివిల్ సప్లై అధికారులు, అక్రమ రవాణాకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేసినారు, సీజ్ చేసిన బియ్యాన్ని మంథిని గోదాముకు తరలించినట్లు అధికారులు తెలిపారు, ఈ దాడిలో అడిషనల్ ఎస్పీ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, ఎస్సై జంగయ్య, డిటి రవీందర్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్ సిబ్బంది నిఘా పెట్టి పట్టుకున్నారు.

# ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

కోరుట్ల, ప్రభాతవార్త :



స్వాతంత్రం నాకు పూర్వం బ్రిటిష్ పాలకులతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం నాలుగు కోడలుగా విభజించి కార్పోరేట్ సంస్థల యజమానులకు అనుకూలంగా మార్చటాన్ని వ్యతిరేకిస్తూ భారతదేశంలోని జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 20 తారీకు లో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అసంఘటిత రంగంలోని సివిల్ సప్లై హమాలీ గోడం ఆమాలి వ్యవసాయ మార్కెట్ అమాలి బజార్ హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పిలుపునిచ్చారు. బుధవారం రోజున కోరుట్ల మెట్పల్లి డివిజన్ కేంద్రంలోని సివిల్ సప్లై బియ్యం గోదాముల వద్ద హమాలీ కార్మికులచే దేశ వ్యాప్త సమ్మె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని అంబానీ ఆదాని లాంటి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మార్చే విధానాన్ని పార్లమెంట్లో అమలు చేయకుండా కార్మిక సంఘాలు నిరోధిస్తున్నాయని, ఈ చట్టాలు అమల్లోకి వస్తే 8 గంటలకు బదులు 12 గంటలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, నరసయ్య, ఇస్తారు, రాజు, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

## క్వాయిల్ పక్షుల పెంపకంపై రైతులకు శిక్షణ

కోరుట్ల, ప్రభాతవార్త :



పీవీ. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం కోరుట్లలోని పశువైద్య కళాశాల పశుగణన క్షేత్ర ఆధ్వర్యంలో జాతీయ మాంస పరిశోధన సంస్థ వారి సహకారంతో క్వాయిల్ పక్షుల పెంపకం పై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేషన్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ క్వాయిల్ పక్షుల పెంపకం యొక్క ప్రాముఖ్యతను వివరించి, కరపత్రాన్ని ఆవిష్కరించి రైతులకు అందజేశారు. పశుగణన సముదాయం విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ కాయిన్ పక్షుల పెంపకం గ్రామీణ ప్రజలకు జీవనోపాధిగా మలుచుకోవచ్చన్నారు. ఈ పక్షుల మాంసం, గుడ్ల ప్రాముఖ్యతను రైతులకు వివరించామన్నారు. క్వాయిల్ పక్షుల యాజమాన్య పద్ధతులు గృహ, దాన నిర్వహణ వ్యాధుల నివారణ చర్యలపై డాక్టర్ లు వివరించారు ఈ కార్యక్రమంలో వైద్యులు సకారం, కీర్తన, సౌమ్య, సుష్మ, శిరీష, రవికాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తనకాన్ కాన్ఫరెన్స్ కు హాజరుకావాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



2025 మే 24,25వ తేదీలలో కరీంనగర్ లో నిర్వహించనున్న తానకాన్ 2025 అనువల్ కాన్ఫరెన్స్ కు హాజరు కావాలని బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన జగిత్యాల తనకాన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా.సురేష్ కుమార్ , కార్యదర్శి అజయ్ రెడ్డి ,కరీంనగర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రాజకుమార్, కోశాధికారి మహేష్ ,డాక్టర్ శశి కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

నర్మెట, మే 14 ప్రభాతవార్త :

హనుమాన్ దీక్ష స్వాములు నర్మెట మండలకేంద్రంలో బుధవారం ఘనంగా భక్తి శ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా 18అడుగుల హనుమాన్ విగ్రహాన్ని వాహనంలో ఉంచి గురుస్వామి ఆవిడపు లక్ష్మయ్య ఆధ్వర్యంలో భజనలతో వీధులలో ఊరేగిస్తూ రామనామ స్మరణ భక్తి గీతాలతో కార్యక్రమం చేపట్టారు. గత నెల 12న మాలధారణతో దీక్షలు ప్రారంభించిన స్వాములు ఈ నెల 22న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దీక్ష విరమణ చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్ సత్యనారాయణ బిజ్జా సత్యనారాయణ మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టగా స్వాములు భక్తులు, పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**డి ఈ ఓ జనార్ధన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

జిల్లాలో పని చేస్తున్న గణితం, ఆంగ్లం సాంఘిక శాస్తం బోధించే ఉపాధ్యాయులకు ఐదు రోజులు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియం చేసుకోవాలని డీఈవో జనార్దన్ తెలిపారు. బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న కాలాన్ని అనుగుణంగా అప్డేట్ అవుతూ టెక్నాలజీ నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో శారద , పద్మిని, వెంకటేశ్వర్లు, కోర్సు కో ఆర్డినేటర్ శైలజ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన మృతుని కుటుంబానికి స్థానిక మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్ బుధవారం నిత్యావసర సరుకులు అందించారు. గ్రామానికి చెందిన శ్రావనపెల్లి లక్ష మ్రణ్ గత నాలుగు రోజులుగా క్రితం అనారోగ్యంతో మరణించారు.మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం 25 కేజీల బియ్యం,5 లీటర్ల వంట నూనె ను అందించారు.మాజీ సర్పంచ్ మాట్లాడుతూ పేదల కోసం ఎల్లప్పుడూ సహాయ కారిగా పని చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు గన్నేరం నర్స య్య,అంబేడ్కర్ సంఘం సభ్యులు బట్టు అనిల్,చిట్యాల సంజిత్,శనిగరం అనిల్,శ్రావణపెల్లి జాన్, గొడిశేల రజినీకాంత్,బంగారి రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం

గోవిందరావుపేట ప్రభాతవార్త

ప్తసర రాంపూర్ బొడ్రాయి ప్రతిష్టాపన తృతీయ వార్షికోత్స వాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో రాంపూర్ ప్రజలంతా బోనాలతో బొడ్రాయి అమ్మవారి ప్రాంగణానికి తరలివచ్చి బోనాలు సమర్పించారు. వేదపండితులు డింగిరి రంగాచార్యులు, హరీష్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య నాభిశిల తృతీయ వార్షికోత్స వ పూజలు, గణపతి హోమం, వాస్తు హోమం, కార్యక్రమాలను ఘనంగా వేద పండితులు నిర్వహించారు. గ్రామ దేవత బొడ్రాయి వద్ద గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేకంగా జల అభిషేకాలు, సాముహిక కుంకుమార్చన విశేష పూజలు వేద పండితులచే నిర్వహించారు. బొడ్రాయి, నాభిశీల,గ్రామ దేవతలను దర్శించుకున్న గ్రామ ప్రజలు పాడిపంటలు, గ్రామాన్ని చల్లగా చూడు తల్లి అని వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా వేద పండితులు బొడ్రాయి, కుంకుమార్చన విశిష్టతను వివరించారు. మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బొడ్రాయి కమిటీ వాళ్లు మాట్లాడుతూ, సకల దేవతల ఆశీస్సు లతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలోమహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## బీరయ్య పండగకు హాజరైన ఎమ్మెల్యే ఆది


భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలం రాజలింగంపేట గ్రామంలో గొల్ల కురుమలు బీరయ్య పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పండక్కి గ్రామ సంఘం సభ్యులు సీనియర్ నాయకులు నీరేటి మల్లేశం పండగకు ఆహ్వానించగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ఆది శీను హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీరయ్య పండుగకు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ ఊరి అభివృద్ధికి ఎన్నో పనులు చేపట్టామని ఇకముందు కూడా గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయం ఉంటుందన్నారు. రాజలింగంపేట గ్రామానికి ఎన్నో నిధులు విడుదల చేయించి రోడ్లు గాని బతుకమ్మ ఘాటు గాని దసరా సందర్భంలో గాని ఎంతగానో వివిధ పనుల ఏర్పాట్లకు కృషి చేశారని తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమాలలో సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మకిలి ఇజ్రాయిల్, కిషన్ గౌడ్, రాజిరెడ్డి, లచ్చయ్య నాయక్, క్యాట నరహరి, ప్యాట నారాయణ, ప్యాట వెంకటేష్, జంగాపల్లి భూమయ్య, నరేష్, చిగుర్ల మహేష్, జడ నడిపి గంగారం, గుగ్గిళ్ళ గంగారాం, జడ అశోక్, జడ బీరయ్య,కేశవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గోమాతకు బూరెలతో నైవేద్యం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో మహిళలు భూమాతకు బూరెలను నైవేద్యంగా పెట్టి భూమాత శాంతించాలని పూజలు చేశారు. గత పది రోజుల క్రితం గ్రామంతో పాటూ భూమి కంపించగా, పూర్వం నుండి ఎప్పుడైన భూమి కంపిస్తే భూమాతకు బూరెలు నైవేద్యంగా సమర్పిస్తే శాంతిస్తుందని నమ్ముతారని, అందుకే కొందరు మహిళలు బూరెలు చేసి గ్రామ శివారులో ఓ చెట్టు వద్ద మట్టి తీసి,ఆ మట్టిలో ముగ్గు చేసి,పసుపు కుంకుమ వేసి ఆ తర్వాత బూరెలను నైవేద్యంగా అందజేశారు. భూమాతకు బూరెలంటే ఎంతో ఇష్టమట అందుకే వాటిని నైవేద్యంగా సమర్పిస్తే అమ్మ శాంతిస్తుందన్నారు. మరోసారి భూకంపం రావద్దని బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఉద్దేశ్యంతో చేపట్టామని మహిళలు చెపుతున్నారు .

## పెద్దమ్మతల్లికి పూజలు చేయాలి

*నల్లబెల్లి, మే 14, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా వారంలో ఒక రోజు పెద్దమ్మతల్లికి పూజలు చేయాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్, ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్‌లు అన్నారు. బుదవారం మండలంలోని నారక్కపేట పెద్దమ్మగుడి ప్రారంభోత్స వ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పెద్దమ్మతల్లి గుడులలో వారంలో ఒక రోజు పూజలు చేయాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా దేవాదాయ శాఖతో మాట్లాడి విధివిధానాలు రూపకల్పన చేయాలని, పెద్దమ్మ గుడి స్థల దాత సురబోయిన రాంబాబు, విగ్రహ దాత వైనాల అశోక్, పోతరాజు విగ్రహ దాత ఉప్పుల మహేష్, ముదిరాజ్‌లకు మెపా పక్షాన నరక్కపేట ముదిరాజ్‌ల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

# యూరియా వాడకాన్ని తగ్గించాలి : జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



రైతులకు సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలని వానకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూతన కార్యక్రమాన్ని జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ ఆధ్వర్యంలో జగిత్యాల వారితో కలిసి బుధవారం కొడిమ్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రైతులు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి యూరియా వాడకాన్ని తగ్గించి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. రాబోవు నెల రోజులపాటు జిల్లాలో వివిధ గ్రామాల్లో జరిగే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కె. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని దీనిలో భాగంగా రైతులను రాబోవు వాన కాలం సాగుకు సమాయత్తం చేసే అంశాలను రైతులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ శాస్త్రవేత్తలు, విద్యార్థినిలు ఇట్టి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా ఆరు సూత్రాలైన తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి, అవసరాన్ని నిమిత్తం రసాయనాలను వాడండి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రసీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందండి, సాగునీటిని ఆదా చేయండి భావితరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి సుస్థిరాదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాల పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ విధంగా పైన తెలిపిన ఆరు అంశాలను పాటిస్తామని రైతులందరూ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్రప్రసాద్, మండల వ్యవసాయ అధికారి జ్యోతి, మండల ఉద్యానవన శాఖ అధికారిని స్వాతి, రాకేష్, తెలంగాణ సీడ్ కార్పొరేషన్ అధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణాధికారులు ప్రశాంత్, శ్రీలత రాజేష్, రావేప్ విద్యార్థినిలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## తూకం వేసిన ధాన్యం వెంటనే మిల్లుకు తరలించాలి

జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొడిమ్యాల, కోనాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత బుధవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశానుసారం తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అదేవిధంగా రైతు వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి తూకం వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచించారు. తహసీల్దార్ రమేష్, ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వామి, సిసి మంగ, కొనుగోలు కేంద్ర కమిటీ మెంబర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రులు

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన వెల్దుర్తి గ్రామానికి చెందిన అయిలేని శాంతపురావు జయ ల కుమార్తె సామ్యా అజేయ్ రావుల వివాహ వేడుకల్లో మాజీ మంత్రులు గోడిశెల రాజేశం గౌడ్, కొప్పుల ఈశ్వర్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారితో పాటు గొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,గుడాల రాజేశం గౌడ్,పుల్లరి సత్యనారాయణ ,మనలా కిషన్ ,గంగిపెల్లి శేఖర్, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## బలమైన ఆహారంతోనే తల్లి బిడ్డ క్షేమం

అంగన్వాడీ పిల్లలకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అంగన్వాడీ స్కూల్లకు వేసవి సెలవులు ఉన్నందున పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు బుధవారం టెక్ హోమ్ రేషన్ పంపిణీ చేశారు.జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ 1 సూపర్ వైజర్ కవితారాణి ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహనా కల్పించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అంగన్వాడీ స్కూల్లకు ఈసారీ ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిన దృష్ట్యా పిల్లలు, గర్భిణీలు, బాలింతలు,ప్రీ స్కూల్ పిల్లలకు సూపర్ వైజర్ కవితరాణి బియ్యం, పప్పులు, గ్రుడ్లు,నూనె, బాలామృతం, పాలు ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు ఎత్తులు, బరువులు చూసి, ఇమ్యూనైజేషన్ సందర్భంగా వైద్య సిబ్బంది పిల్లలకు టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాదేశి శిరీష, ఆశా కార్యకర్త మంజుల, అంగన్వాడీ టీచర్ అరుణ, బాలింతలు, గర్భిణీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి కురిసిన అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం,రైతన్నకు భారీ నష్టం

రాయికల్, ప్రభాతవార్త:



రాయికల్ మండలం, అల్లీపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక బి.ఆర్.యస్ నాయకులతో కలిసి రాయికల్ మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ యాదవ్ పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రాత్రి కురిసిన అకాల వర్షంతో చాలా వరకు వరిధాన్యం తడిసి రైతులకు తీవ్ర నష్టం జరిగింది. కావున తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి మరియు వివిధ కొనుగోలు సెంటర్ లలో మిగిలి వున్న ధాన్యాన్ని వెంటనే లారీలలో తరలించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని రైతుల పక్షన ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు యండి చాంద్ పాషా,సీనియర్ నాయకులు అనుమల్ల మహేష్ , మాజీ సర్పంచ్ కొంపెల్లి రాజమోళి, మాజీ ఉపసర్పంచ్ రాచమడుగు సాగర్ రావు, నాయకులు జానా గంగాధర్,సిరిపురం శ్రీను సింగిరెడ్డి రాంరెడ్డి, ఆకుల నరేష్, జలపతిరెడ్డి, మోహిద్, రెండ్ల రాజం, రాజిరెడ్డి, ఆశాలు, రాజేష్ , రాజు, అంజి, గంగారెడ్డి ,ప్రశాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కల్లెడ లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల రూరల్ ,ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా కల్లెడ గ్రామంలో బుధవారం 84 తెల్ల జాతి పశువులకు 503 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు ఇట్టి కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావాని వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు గంగాధర్ విశాల్ నరేష్ వెటర్న అసిస్టెంట్ గరిగంటి రవి ఆఫీస్ సబ్బార్డినేట్స్ జడ రాజు అనిత గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల మంజూరికై ఎమ్మెల్యేకు వినతి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జర్నలిస్టుల ఇళ్ల స్థలాల మంజూరు కొరకు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం టియుడబ్ల్యూజే 143 యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే వర్కింగ్ జర్నలిస్టుల కనీస అవసరాలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ బూర్ల రమేష్, పైడిపల్లి సతీష్ రావు, కంచర్ల నాగార్జున, కొల్లూరి రవీందర్, నరేశ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన చొప్పదండి శాసనసభ్యులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గుండు మల్లయ్యకు రెండు కళ్ళు లేకపోవడంతో సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ కొడిమ్యాల గుడి మల్లికార్జున్ రెడ్డి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే స్పందించి బాధితుడికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కోలాపురం రమేష్, ముమ్మాడి స్వామి, కంచర్ల రవీందర్, మహంకాళి గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**-సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే రాష్ట్రం ముందంజ**

**-ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేరుస్తున్నాం**

**-గత ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులు ,ఉద్యోగాలు ఇస్తున్నాం**

**-కాంగ్రెస్ ప్రభుత్వం లోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దేశంలోనే తెలంగాణ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ లో బుధవారం మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలల్లో గత ప్రభుత్వం సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ, అదనంగా మహిళలకు ఉచిత రవాణా, గృహాలకు 200వరకు ఉచిత యూనిట్ల విద్యుత్, సిలిండర్ 500 లకే, సన్న రకాలకు 500 బోనస్ అందిస్తోంది.ఏ రాజకీయ పార్టీ కూడా రుణ మాఫీ గురించి ప్రస్తావించడం లేదు. కేవలం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే 21 వేల కోట్ల తో రుణ మాఫీ చేసినం.రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాఅందిస్తున్నాం.ఉమ్మడి రాష్ట్రంలో వై ఎస్ రాజశేఖర్ పాలనలో కల్లం కాడ వడ్లు తూకం వేయడం తెరపైకి తీసుకు వచ్చారు..రాష్ట్ర స్థాయిలో ఈ ఏడాది 45 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించింది. గతేడాది కేవలం 30 లక్షల ధాన్యం సేకరణ చేశారు. జగిత్యాల జిల్లా లో 2,60,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినం.ధాన్యం సేకరణలో రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం డబ్బులు 48 గంటల్లో చెల్లిస్తున్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత పారదర్శకంగా అర్హతకు అనుగుణంగా అందరికీ రేషన్ కార్డు ఇస్తారని ఎవరు కూడా ఊహించి ఉండరు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కేవలం 55 లక్షల రేషన్ కార్డులకే అనుమతి ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో తెల్ల రేషన్ కార్డు కు ప్రాధాన్యత పెరిగింది.ప్రభుత్వం అమలు చేసే స్వయం ఉపాధి పథకాల అమలుకు, ఆరోగ్యశ్రీ, సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు కొలబద్ద కానుంది.అందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని ప్రజా పాలనలో దరఖాస్తుచేసుకున్న ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న జారీ చేస్తున్నారు.ఉమ్మడి రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ గా కొనసాగింది.అర్హత ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలతో రేషన్ కార్డు రాని వారు మా దృష్టికి తీసుకు రావాలని సూచించారు.రేషన్ కార్డు తో నిత్యాసర వస్తువులు అందించనున్నాం.జగిత్యాల లో మామిడి మార్కెట్ కోసం 25 ఎకరాలు కేటాయించి, ఏర్పాటు చేసినం.స్థానిక రైతులు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా మామిడి మార్కెట్, రైతులకు, కూలీల కోసం ఏర్పాటు చేసినం.మామిడి మార్కెట్ లో వేలం నిర్వహిస్తే మామిడి రైతులకు మేలు జరుగుతుంది అని కలెక్టర్ కు విన్నవిస్తే కలెక్టర్ మామిడి మార్కెట్ సందర్శించి, ఆదేశాలు జారీ చేశారు.మార్కెట్ లో కామన్ ప్లేస్ లో మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో వేలం నిర్వహించాల్సి ఉన్నా, మార్కెటింగ్ శాఖ అధికారుల నిర్లప్తత తో రైతులు నష్టపోతున్నారు. మార్కెటింగ్ ఫీజు 4 ఉంటే, 10 రూపాయలు వసులు చేస్తున్నారు. ఇదేమిటని అధికారులను అడిగితే మా దగ్గరికి ఎవరు రావడం లేదు అంటున్నారు.మామిడి లో నాణ్యత ప్రమాణాల కోసం గ్రేడింగ్ పేరిట మరో 10 శాతం వసూలు చేస్తున్నారు.మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో నిర్వహించాల్సి న వేలం ట్రేడర్లు వారి దుకాణాల ఎదుట వేలం నిర్వహిఅంటున్నారు.జిల్లా కలెక్టర్ మామిడి మార్కెట్ను సందర్శించిన తర్వాత కూడా మార్కెట్ లో అవకతవకలు అరికట్టకపోతే ఎలా..మామిడి మార్కెట్ లో అవకతవకలు అరికట్టేందుకు రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ చేయాలి.మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో కామన్ ప్లేస్ లో వేలం నిర్వహించాలి.సీఎం రేవంత్ రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారు.అధికారులు నిత్యం సమీక్షలు చేస్తున్మార్కెటింగ్ శాఖలో చలనం లేకపోవడం దురదృష్టకరం.మామిడి మార్కెట్ లో అవకతవకలకు జిల్లా మార్కెట్ శాఖ అధికారి, మార్కెట్ శాఖ కార్యదర్శి బాధ్యులు మామిడి మార్కెట్ ను పర్యవేకించేలా ఆర్డీఓ కు బాధ్యతలు అప్పగించాలి. మామిడి రైతులు నష్టపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలి.. కమిషన్ 4 శాతానికి మించకూడదు.సూట్ 5 శాతం కు మించకూడదు.తక్ పట్టి వెంటనే జారి చేయాలి.కార్యక్రమంలో కళ్లేపల్లి దుర్గయ్య, బండ శంకర్, గాజంగి నందయ్య, జున్ను రాజేందర్, రమేష్ రావు, షేక్ చాంద్ పాషా, ధరా రమేష్ బాబు,మాజీ ఎంపీపీ మహేష్, సింగరావు, మొగిలి, రఘువీర్, కచ్చు హరీష్, గుండా మధు,మహిపాల్, లైసెట్టి విజయ్, శీలం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో త్వరలో సాండ్ ట్యాక్స్ అమలు

**-ట్రాక్టర్ యజమానులు పూర్తి వివరాలు కలెక్టరేట్లో నమోదు చేసుకోవాలి**

**-వారం రోజుల్లోగా దరఖాస్తులు అందజేయాలి**

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలో త్వరలో సాండ్ ట్యాక్స్ ద్వారా ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇసుక రవాణా పూర్తిగా త్వరలో ఆన్లైన్ చేయ నున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని ట్రాక్టర్ అందరు యజమానులు, బాధ్యులు తమ వాహనాల లైసెన్స్, ఇతర అన్ని పత్రాలు, డ్రైవర్ వివరాలు డ్రైవింగ్ లైసెన్సు తదితర పత్రాలు.. అలాగే జిల్లా కలెక్టర్ పేరిట రూ. 10 వేల డీడీ తీయాలని తెలిపారు. ఆయా వివరాలు, పత్రాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సీ సెక్షన్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. వాహన యజమానులు, బాధ్యులు ఈ వివరాలన్నీ వారం రోజుల్లోగా అందజేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అనుమతి పొందిన సాండ్ రీచ్ ల నుంచి మాత్రమే ఇసుక రవాణా చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్‌గా మేకల ఓదెలు

ముత్తారం, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శ్రీశ్రీశ్రీ కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం డైరెక్టర్‌గా ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల ఓదెలును నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్‌గా తన నియామకానికి సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీనుబాబుకు ఈ సందర్భంగా మేకల ఓదెలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కాసు సదానందం కుమార్తె అరుణ సతీష్ వివాహ వేడుకల్లో బుధవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా కాసిపేట రమేష్ స్వర్ణల కూతుర్ల కర్ణవేదన మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులున్నారు.

## కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్‌కు సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త:



శ్రీశ్రీశ్రీ కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం డైరెక్టర్‌గా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల ఓదెలును పార్టీ సీనియర్ నాయకులు చెల్కల నీరజ జితేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, డైరెక్టర్‌గా నియమితులవడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పోతారం గ్రామ అధ్యక్షుడు నర్ర మల్లయ్య, మాజీ ఎంపిటిసిలు నెత్తెట్ల భారత లక్ష్మి కొమురయ్య, బండ సమ్మయ్య, చెల్కల లింగ భవానీ సుధీర్, నాయకులు చెల్కల ఓదెలు, కోటగిరి శ్రీశైలం, నాంసాని రమేష్, జంగిటి తిరుపతి, బూర్ల ఓదెలు తదితరులున్నారు.

## సఖీ కేంద్రం సందర్శించిన ఉమెన్ కమిషనర్ మెంబర్

జనగామ టౌన్, మే 14 ప్రభాతవార్త :

మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సఖి కేంద్రాన్ని ఉమెన్ కమిషనర్ మెంబర్ గద్దల పద్మ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగాసంస్థలోని రికార్డులు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం స ఖి సిబ్బందితో మాట్లాడి వారి విధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూగ్రామస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, అందులో మహిళా కమిషనర్ వాట్సాప్ నంబర్‌ను కూడా తెలియజేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా వారంలో ఒక రోజు పెద్దమ్మతల్లికి పూజలు చేయాలి

నల్లబెల్లి, మే 14, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా వారంలో ఒక రోజు పెద్దమ్మతల్లికి పూజలు చేయాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్, ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్‌లు అన్నారు. బుదవారం మండలంలోని నారక్కపేట పెద్దమ్మగుడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పెద్దమ్మతల్లి గుడులలో వారంలో ఒక రోజు పూజలు చేయాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా దేవాదాయ శాఖతో మాట్లాడి విధివిధానాలు రూపకల్పన చేయాలని, పెద్దమ్మ గుడి స్థల దాత సురబోయిన రాంబాబు, విగ్రహ దాత పైనాల అశోక్, పోతరాజు విగ్రహ దాత ఉప్పుల మహేష్, ముదిరాజ్‌లకు మెపా పక్షాన నరక్కపేట ముదిరాజ్‌ల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్, ఇంచార్జులు సిద్ద రాంబాబు, కాపటి శ్రీను, పెసర కుమారస్వామి, పెసరు సురేష్, ఉప్పుల మహేష్‌లతో పాటు గ్రామ పెద్దలు సిద్ద కృష్ణంరాజు, సిద్దం నటరాజు, సిద్దం కృషంరాజు, సిద్ద నటరాజ్, ఉప్పుల మహేష్, సిద్ద రాంబాబు, సునీల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాత బాదితునికి పరామర్శ

దుగ్గొండి, మే 14, ప్రభాతవార్త

మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రామ్‌రాజ్ ఇటీవల విద్యుద్ఘాతంలో గాయాల పాలయ్యాడు. మండలంలోని అజార హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా బుదవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయకర్‌రావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు పరామర్శించారు. గాయాలు తీవ్రంగా ఉండటంతో అజార ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రామ్‌రాజ్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## కంఠమహేశ్వరస్వామిని దర్శించుకున్న డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి


నర్సంపేట, మే 14, ప్రభాతవార్త

మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలో శ్రీకంఠమహేశ్వర స్వామి-సురమంబదేవి కళ్యాణ మహోత్సవము, శ్రీరేణుక ఎల్లమ్మతల్లి, జమదగ్ని పండుగ సందర్భంగా ఇటుకాలపల్లి గ్రామస్తులను బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి వెంట సన్నిహితులు, భారతీయ జనతా పార్టీ శ్రేణులు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, గర్వందుల రవీందర్‌గౌడ్, పొదల రాజు, బుర్ర శ్రీకాంత్, బాయిని రమేష్, భూక్యా అనిల్, సోనబోయిన సిద్దు, భూక్యా మల్లేష్, జిల్లా నాయకులు నర్సంపేట నియోజకవర్గ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, మండల నాయకులు, యువమోర్చ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు పార్టీ నాయకులు సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి కోసం పోటాపోటీ

## రేసులో ఏడుగురు..కష్ట కాలంలో పార్టీకి పనిచేసిన వారికి పదవి కట్టబెట్టాలని సీనియర్లు పట్టు

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



తంగళ్ళపల్లి మండల అధ్యక్ష పదవి కోసం తీవ్ర పోటీ నెలకొంది.మండల అధ్యక్ష పదవి కోసం ఏడుగురు పోటీ పడుతున్నారు.కీలక పదవి కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.అధ్యక్ష పదవి కోసం నాయకులకు,కార్యకర్తలకు ఫోన్లు చేస్తూ మాకు సపోర్ట్ చేయాలని పార్టీ అధినాయకుల ఆశీస్సులు ఉన్నాయని ప్రచారం చేస్తున్నారు.ఒకవైపు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నూతన మండల అధ్యక్షులు గా ఎన్నిక కావాలంటే 2017 వ సంవత్సరం నుండి పని చేసిన వారికే మండల కాంగ్రెస్,బ్లాక్ కాంగ్రెస్ పదవులు వస్తాయని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారు.కానీ తంగళ్ళపల్లి లో మాత్రం పరిస్థితి వేరేలా ఉంది.ప్రస్తుతం జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న మునిగల రాజు,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న గుగ్గిల శ్రీకాంత్ తో పాటు కటకం రాజశేఖర్,సత్తు శ్రీనివాస్ రెడ్డి,మచ్చ శ్రీనివాస్,ఆసరి బాలరాజు యాదవ్,చుక్క శేఖర్ లు మండల అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు.మండల అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందోనని మండల ప్రజలు,పార్టీ నాయకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు... కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వాళ్లకు పార్టీ పెద్దలు అవకాశం కల్పించాలి....కష్ట కాలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసినం.అక్రమ కేసులు పెట్టుకున్నాం.జైలు పాలయ్యాము.ఇండ్లపై పోలీసులు దాడులు చేసిన వెనకడుగు వేయకుండా పార్టీని అంటిపెట్టుకుని ఉన్నాం.అవమానాలు భరించాం.క్రమశిక్షణతో పార్టీ కోసం పని చేసాం అని కష్ట కాలంలో పార్టీకి పని చేసిన వాళ్ళ మాట. లాబీయింగ్ చేసే వాళ్లకు పదవి ఇస్తే భవిష్యత్తులో పార్టీ మనుగడ కష్టతరమనే చర్చ పార్టీలో,మండలంలో గంటాపథంగా వినిపిస్తుంది.పార్టీ నాయకులు,కార్యకర్తలు,అధికారులు,ప్రజలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసే వారిని పరిగణలోకి తీసుకొని పార్టీ పరిశీలకులు,అధినాయకులు అవకాశం కల్పించాలి అని పార్టీ శ్రేణులు కోరుతున్నారు.అధ్యక్ష పదవి పై ఉత్కంఠ నెలకొంది.అధ్యక్ష పదవి ఎవరికి వస్తుందో వేచి చూడాల్సిందే..

సిరిసిల్ల వార్త

## రెవిన్యూ అధికారులు పాఠశాల దారి నుండి ఇసుక ట్రాక్టర్లు వెళ్లకుండా చూడాలి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



మండలంలోని గర్జనపల్లి ములవాగు నుండి మండలంలోని గ్రామాల ప్రజల అవసరాలకు ఇసుక తీసుకు వచ్చే ట్రాక్టర్ల ను గ్రామంలోని పాఠశాల దారి నుండి నడపకుండా మాజీ సర్పంచ్ గొర్రె కరుణ రంజిత్ కుమార్ నిషేదించారు తద్వారా ఇసుక ట్రాక్టర్లు వాగు నుండి గుట్ట బోరు ప్రక్క నుండి నేరుగా ఫారెస్ట్ ఆఫీసుల వద్దాకు ట్రాక్టర్లు నడిచేవి మళ్ళీ బుధవారం రోజు పాఠశాల దారి నుండి నడవడంతో గ్రామానికి చెందిన యువకులు దారికి అడ్డంగా ఇనుప రాడ్ పెట్టడం జరిగింది ఇ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి ట్రాక్టర్లు నడవకుండ రెవెన్యూ అధికారులు నిబంధనలు పెట్టడంతో ట్రాక్టర్ యూనియన్ ఓనర్లు, డ్రైవర్లు పాఠశాల విద్యార్థులకు ప్రమాదాలు జరుగుతయన్న ఆలోచనతో ఇ దారిగుండా ట్రాక్టర్లు నడపకుండా రెవిన్యూ అధికారులు చర్యలు చేపట్టారు ప్రస్తుతం ఇసుక ట్రాక్టర్లు పాఠశాల దారి గుండా నడపకుండా చూడాలని గర్జనపల్లి గ్రామ యువకులు కోరుతున్నారు మండల అవసరాలకు కాదని ఇసుక ప్రక్క మండల గ్రామాలకు రెవిన్యూ అధికారులు డి డి లు ఇస్తుండటం తో గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# రైతులను గోస పెట్టదు

## అకాల వర్షానికి తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి.

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.రైతులను గోస పెట్టదు.అకాల వర్షానికి తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు నందగిరి భాస్కర్ గౌడ్ అన్నారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో ధాన్యం తడిసి ముద్దయిందన్నారు.తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు.ధాన్యాన్ని అమ్ముకున్న రైతులకు ఇంతవరకు డబ్బులు పడలేదని ఆరోపించారు.బిఆర్ఎస్ హయంలో మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామని పేర్కొన్నారు.రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు.రైతులకు కేటీఆర్ సేన అండగా ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షులు నందగిరి భాస్కర్ గౌడ్,ఉపాధ్యక్షులు మామిడాల విజయ్,రేగుల రాజు,ప్రధాన కార్యదర్శి తౌటి శివ, మండల ఇంచార్జ్ మామిడాల ఉమ శంకర్,సోషల్ మీడియా అధ్యక్షులు విన్ను బాబు,సోషల్ మీడియా ఉపాధ్యక్షులు,బోట్కు అజయ్,కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షుడు బాలసాని వెంకటేష్,ఉపాధ్యక్షులు బోనుగాని మహిపాల్,కార్యదర్శి మిడిదొడ్డి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాల్లో నిత్యం వెలుగుతున్న విధిలైట్లు

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

మండలంలోని గ్రామాలలో రాత్రి పగలు తేడా లేకుండా విద్యుత్ వినియోగించబడుతున్న కూడా చూసి చూడనట్టు వెళ్లిపోతున్నారు సెస్ సిబ్బంది నిబంధనల ప్రకారం ప్రతి యూనిట్ కు కష్టమర్లకు విద్యుత్ బిల్లు ఇచ్చి బిల్లు వాసులు చేసే సెస్ అధికారులు ఎందుకు విచ్చలవిడిగా నిరుపయోగంగా వినియోగించ బడుతున్న విద్యుత్ సరఫరాను ఎందుకు అరికట్టలేకపోతున్నారని ప్రజలు అంటున్నారు గ్రామాలలో గ్రామపంచాయతీ లపై సెస్ అధికారులు సిబ్బంది చర్యలు తీసుకొని అనవసర విద్యుత్ వియోగాన్ని అరికట్టాలని, రాత్రుళ్ళు విధిదీపాల లైట్ల కొరకు వేసే స్విచ్ లు మళ్ళీ గ్రామపంచాయతీ సిబ్బంది ఆఫ్ చేయక అలాగే వెలుగుతున్నాయి ఇప్పటికైనా గ్రామాల్లో నిరుపయోగంగా వెలుగుతున్న లైట్లను ఉదయం అర్పేలాగా సెస్ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బందిపై చర్యలు చేపట్టి విద్యుత్ ను అదచేయాలనీ ప్రజలు కోరుతున్నారు

## రైతులు పంటల మార్పిడి పాటించాలి.

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలములోని రైతులకు మేలైన సాగు పద్ధతులపై శాస్త్రవేత్తలు బుధవారం అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల ఆధ్వర్యంలో పెద్దలింగాపూర్ లో వ్యవసాయ శాఖ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. అలాగే ముఖ్య అతిథి గా వచ్చిన జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు యాజమాన్య పద్ధతులు, కూరగాయలు,పూల సాగు సబ్సిడీ వివరాలు గురించి వివరించారు.రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు.అలాగే వ్యవసాయ కళాశాల వారు నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని,మట్టి పరీక్షలు,పంట మార్పిడి, సుస్థిర ఆదాయము, చెట్లను పెంచడము, పర్యావరణాన్ని కాపాడటం అనే అంశాలపై శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన అధికారిని లత,బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల , అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాధవి,అరుణ్ బాబు,మండల వ్యవసాయ అధికారి సురేష్, ఉద్యాన శాఖ అధికారి గోవర్ధన్, వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి,రైతులు పాల్గొన్నారు.



## 22 నుండి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలుపరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త



ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కు!!పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలను శుభ్రం చేయించాలని, తాగునీటి వసతి కల్పించాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్య సిబ్బంది వద్ద మాత్రలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా పెట్టుకోవాలని, పరీక్షలు నిర్వహించే రోజుల్లో ఆర్టీసీ వారు బస్ లను సమయానుకూలంగా నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలు పోలీస్ బందోబస్తు మధ్య తరలించాలని, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరా లు ఉండాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెంది!!న విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నారు. ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 2385 మంది, సెకండ్ ఇయర్ పరీక్షలకు 1478 మంది విద్యార్థులు హాజరుకానున్నారు . ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 22 వ తేదీ నుంచి 29వ తేదీ దాకా నిర్వహించనున్నారు . ఫస్ట్ ఇయర్ వారికి పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలై పగలు 12 గంటల దాకా, సెకండ్ ఇయర్ వారికి 2.30 గంటలకు మొదలై 5.30 గంటల దాకా చేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమలు....ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎస్బీ డీఎస్పీ మురళి, డీఈఐఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ రజిత, ఆర్టీసీ, పోస్టల్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గోశాల గోవులకు వైద్య పరీక్షలు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండల కేంద్రములోని శ్రీ కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ గోశాలలో ఉన్న గోవులకు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అధికారులు ముందుగా గోవుల వివరాలను సేకరించారు.అనంతరం పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ గోశాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి, పశు వైద్యాదికారిణి లు ఇంద్రజ,చంద్రిక, సహాయకులు వెన్నెల,గోపాలమిత్ర రాజయ్య ,లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:**

ప్రజలు ఈమధ్య కాలంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి అన్నారు. సెల్ ఫోన్లో వస్తున్న వివిధ రకాల మెసేజ్ లను గుడ్డిగా నమ్మి తెరవకూడదని సూచించారు.జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ఆలం రూరల్, రూరల్ ఏసిపి శుభం శుక్లా నగ్రాలా ఆదేశాల మేరకు బుధవారం కొత్తపల్లి మండలం రేకుర్తి లయోలా కాలేజీ ఆవరణలో దేశ సైన్యం, వివిధ రక్షణ విభాగాల్లో ఉద్యోగాల ఎంపిక కోసం శిక్షణ పొందుతున్న యువకులతో కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ మోసాలు,మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగం దుష్పరిణామాలు అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ వర్గాలకు చెందిన ప్రజలు తమ కష్టార్జితంతో సంపాదించి బ్యాంకుల్లో దాచుకున్న డబ్బులను తస్కరించేందుకు సైబర్ నేరగాళ్లు పలు రకాల ఎత్తుగడలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అనునిత్యం అప్రమత్తత అవగాహన కలిగి ఉండటాన్ని ఆయుధాంగా మలుచుకోవాలని చెప్పారు. తమ కుటుంబ సభ్యులు లేదా బంధువులు డిజిటల్ అరెస్ట్ అయ్యారంటూ సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు పాల్పడుతున్నారని, చట్టపరంగా డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని స్పష్టం చేశారు. వివిధ వర్గాల ప్రజలను మానసికంగా ఒత్తిడికి గురిచేసి డబ్బులను కాజేసేందుకు సైబర్ నేరగాళ్ళు పాల్పడుతున్న చర్యలని గుర్తించాలని చెప్పారు. సెల్ ఫోన్, ఏటియం, క్రెడిట్ కార్డులకు సాధారణ పాస్ వర్డ్ లను వినియోగించకూడదని, తమకు మాత్రమే పరిమితం కాబడిన పాస్ వర్డ్ లను ఎంపిక చేసుకున్నట్లయితే ఎలాంటి మోసాలకు గురవ్వకుండా ఉంటారని తెలిపారు. బ్యాంకు ఖాతాల నుండి సైబర్ నేరగాళ్లు డబ్బులను తస్కరించినట్లయితే వెంటనే 1930 నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆకర్షణీయమైన ప్రకటనలను గుడ్డిగా నమ్మి మోసపోవద్దని తెలిపారు. ప్రజల బలహీనతలను ఆసరా చేసుకుని మోసగాళ్లు ఎత్తుగడలతో పన్నాగం పన్నుతున్నారని తెలిపారు.యువత మదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. వివిధ రకాల మత్తులకు బానిసలై యువత చేజేతుల భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొంతమంది యువత చెడు సహవాసాలతో తాత్కాలిక ఉపశమనం, ఉత్సాహం కోసం మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అలవాటై తర్వాత బానిసలుగా మారి జీవితాలను చేజేతుల నాశనం చేసుకుంటున్నారన్నారు. చక్కటి క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకొని జీవితాలను ఆశయాలకు అనుగుణంగా తీర్చి దిద్దుకోవాల్సిన సమయంలో చెడు సహవాసాలతో గాడి తప్పడం విచారకరమని పేర్కొన్నారు. తాత్కాలిక ఉపశమనం, ఉత్సాహం కోసం మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను సేవిస్తుండడం వల్ల ఒళ్ళు గుల్లగా మారి జీవచ్ఛవాలుగా మారడం, ఉన్మాదులుగా తయారవుతుండడంతో ఆందోళన కలిగిస్తున్నారని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత విద్యాభ్యాసాలతో భావి భారత నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. చెడు సహవాసాలకు దూరంగా ఉండటం వల్లనే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చనే విషయాన్ని యువత గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎస్ ఐ సాంబమూర్తి,ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మెన్ సతీష్ రెడ్డి లతో పాటుగా శిక్షణ పొందుతున్న 200 మంది యువకులు పాల్గొన్నారు.



## ఓటీపీ, పర్మిషన్ లేని ఇసుక ట్రాక్టర్లపై చట్ట పర చర్యలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**


చిగురుమామిడి మండలంలో ఇసుక తరలింపు విషయం లో ప్రభుత్వ అనుమతులు, ఓటీపీ లేకుండా ఇసుక దందా కొనసాగిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని చిగురుమామిడి ఎస్సై లు తెలుపుతున్నారు. బుధవారం రోజున రామంచ గ్రామంలో ప్రొఫెషనరీ ఎస్సై జగదీశ్వర్, ఎస్సై శ్రీనివాస్ లు ఇసుక ట్రాక్టర్ యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో ఏలాంటి పర్మిషన్ గాని ఓటీపీ లేకుండా ఇసుక ట్రాక్టర్లు నడుపుతూ పట్టుబడితే అట్టి వారిపై చట్టరిత్యా చర్య తీసుకోబడుతుందని అన్నారు. ఇసుక చలామణి చేసే వారిపై గట్టినిఘా నడుస్తున్నదని వారిపై చట్టపర చర్యలు తప్పవని అన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమాచారం తెలిస్తే ఎవరైనా సరే పోలీస్ శాఖ కు సమాచారం ఇవ్వవచ్చని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇసుక ట్రాక్టర్ యజమానులు, యూనియన్ నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సుందరగిరిలో వెలగని హైమాస్ లైట్లు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో అభివృద్ధి కుంటుబడింది అనడానికి చిమ్మ చీకటే ఉదాహరణ గా చెప్పవచ్చు. లక్షలాది రూపాయలు వెచ్చించి ఆర్భాటంగా గ్రామం లో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్ల పనితీరును పట్టించుకునే వారు లేకపోవడం బాధాకరం. గత వారం రోజుల నుండి గ్రామం లో జరుగుతున్న వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల దృష్ట్యా కూడా హైమాస్ లైట్లను మారామ్మాత్తు చేస్తలేరని చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు అంటున్నారు. కనీసం గురు, శుక్రవారం రోజుల్లో జరగబోయే బండ్ల తిరుగుట, రథోత్సవం దృష్ట్యా హైమాస్ లైట్లు వెలిగే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. నాణ్యత లోపంతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లు అతి కొద్ది కాలం లోనే రిపేర్ రావడం దౌర్భాగ్యం అని అంటున్నారు.



## శరవేగంగా ఐకేపీ కొనుగోళ్లు,

### రైతు ఖాతాల్లో పది కోట్లు జమ

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం లోని ఐకేపీ సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు శర వేగంగా సాగుతున్నాయి. బుధవారం రోజు నాటికి ఏడు కేంద్రాల్లో 1056 మంది రైతుల వద్ద నుండి 56,400 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేసి, 13 కోట్ల రూపాయలకు గాను 10 కోట్ల రూపాయలు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ



చేసినట్లు ఐకేపీ ఏపీఎం మట్టేల సంపత్ ప్రభాత వార్తకు తెలిపారు. వీరు మాట్లాడుతూ మా మహిళా సంఘాల ప్రతినిధులతో సమర్థవంతంగా ఆయా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల నిర్వహణ కొనసాగుతుందని, పనితీరు చక్కగా ఉందని, కేంద్రాల్లో ఎదురయ్యే రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఏపీఎం అంటున్నారు. గత సీజన్లో ఐకేపీ ఆధ్వర్యంలో నడిచిన కేంద్రాల కంటే ప్రస్తుతం వాటి సంఖ్య పెరిగిందని నేడు ఏడు కేంద్రాల్లలో ఐకేపీ కొనుగోళ్ళు జరుగుతున్నాయని అంటున్నారు. ఈ సారి రికార్డు స్థాయిలో వరి ధాన్యం పండిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వివాహ వేడుకల్లో బిజెపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జివిఆర్..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కొండపలకల గ్రామ మాజీ ఎంపీటీసీ, బిజెపి జిల్లా



ఉపాధ్యక్షుడు గుర్రాల ఉమారాణి వెంకట్ రెడ్డి కూతురు శ్రీలేఖ శ్రీపాల్ రెడ్డి వివాహ వేడుకల్లో బుధవారం అలుగునూర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు జగదీశ్వర చారి, మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పలు పార్టీల నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## శీ వెంకటేశ్వర స్వామి జాతరలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి...

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర జాతర వైభవంగా నిర్వహించారు. ఈ జాతరలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళీధర్ రావు, మండల కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్,



అల్లాడి రఘునాథరావు, వినోద్ సాయి తదితరులు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ మహిళ మృతి..

**మానకొండూర్ ప్రభాతవార్త :**

వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి మన్నెమ్మ (47) అనే మహిళ రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బుధవారం మానకొండూరు సిఐ సంజి వ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. వీణవంక మండలం మామిడాల పల్లి కి చెందిన కొమ్మిడి సమ్మిరెడ్డి తన భార్య మన్నెమ్మ ను తన బైక్ పై కరీంనగర్ లో ఆసుపత్రికీ తీసుకువెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తిరిగి స్వగ్రామానికి ఈనెల 10న పచ్చునూర్ గ్రామం నుండి వెళ్తుండగా ఎదురుగా ఇసుక లారీల లైట్ల తో రహదారి కనిపించక రహదారిపై ధాన్యం కుప్పలు దానిపైన నల్లటి కవరు చీకట్లో కనిపించగా బైకు అదుపుతప్పి వెనకాల కూర్చున్న భార్య మన్నెమ్మకు తలభాగం గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా కరీంనగర్ కు తరలించారు. మన్నెమ్మ ఆరోగ్యం క్షమించడంతో హైదరాబాదుకు తరలించగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. రోడ్లపై ధాన్యం కుప్పలు పోసి తన భార్య మృతికి కారణమైన నలుగురు రైతులపై కేసు నమోదు చెయ్యాలని మృతురాలి భర్త సమ్మిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

# కరీంనగర్ వార్త

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):*

కరీంనగర్ జిల్లాలో ఇదివరకే మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం గృహ నిర్మాణ సంస్థ అధికారులతో, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొదటి దఫా మంజూరైన 2027 ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఈ వారాంతంలోగా అన్ని ఇండ్లకు మార్కింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. 15 రోజుల్లోగా మంజూరైన అన్ని ఇండ్లు బేస్మెంట్ లెవెల్ కు చేరాలని అన్నారు. హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ, మునిసిపల్ అధికారులు సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. లబ్ధిదారులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని మండల కేంద్రాల్లో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పనులను ఈనెల 25 లోగా పూర్తి చేయాలన్నారు. మొదటి విడత చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, డిఆర్డిఓ వేణు మాధవ్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.





## నూతన కానిస్టేబుళ్లకు టెక్నాలజీపై శిక్షణ

*కరీంనగర్ క్రైమ్,(ప్రభాతవార్త):*

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని వివిధ పోలీస్ స్టేషన్లలో కొత్తగా నియమితులైన కానిస్టేబుళ్లకు టెక్నాలజీ వినియోగంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. కమిషనరేట్ కేంద్రంలోని ఐటీ కోర్ కార్యాలయంలో పోలీసులు వినియోగించే వివిధ సాఫ్ట్‌వేర్లు, అప్లికేషన్లు,సాంకేతిక పరిజ్ఞానంపై బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, కమిషనరేట్ వ్యాప్తంగా కొత్త కానిస్టేబుళ్లకు బేసిక్ ట్రైనింగ్‌లో అందించిన శిక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి టెక్నాలజీపై మరింత పట్టు సాధించేలా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. శిక్షణలో భాగంగా సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో ఈసమన్ల జారీ, అమలు, టీఎస్‌కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈసాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్ సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాల గురించి, సీడీఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై మూడు రోజుల పాటు శిక్షణ ఉంటుందని వివరించారు. నేరాల ఛేదనలో సాంకేతికతను ఉపయోగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ కార్యాలయ ఇన్‌స్పెక్టర్ సరిలాల్,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





## మాదకద్రవ్యాలపై అవగాహన

*కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):*

మాదకద్రవ్యాల వాడకం ద్వారా అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, వాటిని తప్పనిసరిగా నియంత్రించాల్సిన అవసరం సమాజంలో ఎంతగానో ఉందని జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల కేంద్రంగా జిల్లా పరిపాలన అధికారి పమెల సత్పతి ఆదేశాల మేరకు, జిల్లా విద్యాధికారి మార్గదర్శకమున నిర్వహించబడుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు.. మాదకద్రవ్యాలు మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగిస్తాయని ముఖ్యంగా మెదడు పైన నాడి వ్యవస్థ పై తీవ్రమైన ప్రభావాన్ని చూపెడతాయని చెప్పారు. శ్వాస సంబంధితమైన ఊపిరితిత్తుల పనితీరు సైతం మందగిస్తుందన్నారు. అత్యంత కీలకమైనటువంటి జ్ఞాపకశక్తి క్షీణించడంతోపాటు ఏకాగ్రత లోపించడం ద్వారా వ్యక్తుల యొక్క అభివృద్ధికి మందగిస్తుందన్నారు. నేడు చాలా మంది విద్యార్థులకు అవగాహన లేమితో మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని ఇది అభివృద్ధికి పెద్ద ఆటంకమని ఈ ఆటంకాన్ని తొలగించేటువంటి బాధ్యత మీదే అని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నేర్చుకున్నటువంటి విషయాలను తరగతి గదిలో అమలుపరచడమే కాకుండా విద్యార్థులలో చైతన్యం కలిగించాలన్నారు. వాటి వాడకం పట్ల కలిగే ఆటువంటి హానిని వివరంగా తెలిపి వాటి నుండి దూరం చేయాలని కోరారు. ఆలోచన శైలి కూడా మారుతుందని ఇవన్నీటిని కూడా మార్చాల్సిన బాధ్యత గురువులదేనని తెలిపారు. తరగతి గదుల్లో విద్యార్థులకు నేర్పిన విషయాలు వారి అభివృద్ధి పై తీవ్రమైన ప్రభావం చూపెడుతుందని చెప్పారు. డ్రగ్స్ నియంత్రణ చట్టం 1970 ద్వారా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం ద్వారా కలిగేటువంటి నష్టాలను, తీసుకున్నటువంటి చర్యలను స్పష్టంగా తెలియజేసినట్లయితే వాటి వాడకం నుండి వారు దూరమవుతారని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశయాలు విద్యార్థులకు తెలియజేయాలని, విద్యా వ్యవస్థలో వారు ఏర్పరచుకున్న లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రోత్సాహం అందించి ముందంజలో ఉండాలని కోరారు. తల్లిదండ్రులు చెప్పిన విషయాలను విద్యార్థులు పట్టించుకోకపోయినా ఉపాధ్యాయులు చెప్పే విషయాలను తప్పనిసరిగా వింటారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం మాదకద్రవ్యాల నివారణకై అనేక చట్టాలను రూపొందించడమే కాకుండా నియామ నిబంధనలు రూపొందిస్తూ అరికట్టుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు,రిసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...



## సీబీఎస్ఈ పదవతరగతి ఫలితాల్లో అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రభంజనం

*కరీంనగర్ రూరల్, (ప్రభాతవార్త):*

సీబీఎస్ఈ మంగళవారం ప్రకటించిన ఫలితాలలో అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించి, కరీంనగర్ జిల్లాలో రెండవ స్థానంలోఅత్యధిక మార్కులు పొంది అగ్రగామిగా నిలిచింది. 50 శాతం మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రికార్డు సృష్టించారు. బుధవారం కొత్తపల్లిఅకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో ప్రెస్ మీట్ నిర్వహించి స్కూల్ యాజమాన్యం వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శిరీష మాట్లాడుతూ బోధన, బోధనేతర రంగాలలో ఉత్తమ క్రమశిక్షణతో పాటు సరికొత్త అధ్యయన పద్ధతులు , అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రగతి పథంలో లక్ష్యాలను చేరుకుంటున్నామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఏసీ క్యాంపస్, స్పోర్ట్స్ నిర్వహిస్తూ విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడుతున్నామని చెప్పారు. ఐఐటి, నీట్ కోర్సులకు ప్రత్యేక బోధన పద్ధతులు పాటిస్తూ విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచుతూ సృజనాత్మకంగా విద్యార్థుల ప్రగతికి పాటుపడుతున్నామని వివరించారు. ఉత్తమ క్రమశిక్షణతో పాటు, ఒత్తిడి లేని విద్యను అభ్యసింపజేస్తూ విద్యార్థుల ప్రగతికి తోడ్పడుతున్నామన్నారు. జిల్లాలో రెండవ స్థానంలో నిలిచినందుకు గర్వంగా ఉందన్నారు. పాఠశాల డైరెక్టర్ శిరీష పొల్సాని విద్యార్థులను అభినందించారు. ఈ సమావేశంలో పాఠశాల చైర్మన్ యాదగిరి సుజిత్ రావు, ట్రస్మా గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.



## బీసీ వసతి గృహం బాలికకు కాంస్య పతకం

*కరీంనగర్ టౌన్, (ప్రభాతవార్త):*

ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్లో ఉంటూ కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న సిరిచందన డెహ్రాడూన్ లో జరిగిన ఏసియన్ పవర్ లిఫ్టింగ్ జూనియర్ విభాగంలో కాంస్య పతకం సాధించింది. ఏసియన్ యూనివర్సిటీ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సిరి చందనను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. సిరిచందనను బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ అభినందించారు.

## జిల్లా జైలు,సఖి కేంద్రాన్ని సందర్శించిన మహిళా కమిషన్ మెంబర్

*కరీంనగర్ క్రైమ్,(ప్రభాతవార్త):*

శక్తి సదన్, సఖి, కారాగారాలను సందర్శించాలన్న జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు కరీంనగర్ లోని జిల్లా కారాగారాన్ని, సఖి



కేంద్రాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతి రావు బుధవారం సందర్శించారు. జిల్లా జైలులో మహిళా ఖైదీలతో మాట్లాడి వారికి ఏర్పాటు చేసిన సదుపాయాలు, అందిస్తున్న ఆహారం, వైద్య సేవలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీల ఆధ్వర్యంలో ఇక్కడ ఏర్పాటు చేసిన అగర్బత్తుల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించారు. కరీంనగర్ సప్తగిరి కాలనీలోని సఖి కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు తనిఖీ చేశారు. సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారి వివరాలను పరిశీలించారు. బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా కమిషన్ సభ్యురాలు వెంట జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి, కోఆర్డినేటర్ శ్రీలత ఉన్నారు.

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

*కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):*

కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన వి.గంగాధర్ ను వారి కరీంనగర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో విశిష్ట అనుభవం కలిగిన విద్యావేత్త, ఇంటర్మీడియట్ విద్యా చరిత్రలో ఎన్నో చారిత్రాత్మక విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. బోర్డ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడే పలు కార్యక్రమాలకు చేయూతనిస్తామని, బోర్డు వారి నియమ నిబంధనలను చక్కగా అమలుపరచి కరీంనగర్ జిల్లా ఖ్యాతిని రెట్టింపు చేస్తామని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.



హుజూరాబాద వార్త

## బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**-- పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**-- జిల్లా ఎస్పీ మహేష్, బి. గితే ఐపిఎస్**

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్, బి. గితే ఐపిఎస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. బుధవారం బోయినిపల్లి పోలీస్ స్టేషన్ లను సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, స్టేషన్ రికార్డ్స్, పెండింగ్ ఫైల్స్, రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ గ్రామాలను తరుచూ సందర్శించాలని అన్నారు. పాత నేరస్తుల పై రౌడి షీటర్స్ పై నిఘా ఉంచాలని అన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్దతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. స్టేషన్ పరిధిలో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు సూచించారు. ఎస్పీ వెంట వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్, పిఎస్ఐ అనిల్ కుమార్, సిబ్బంది ఉన్నారు.




## పత్తి విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలి

**-- ఏడిఏ సునీత**

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

రైతులు పత్తి విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలని ఏడిఏ సునీత జమ్మికుంట మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏడిఏ సునీత, ఇతర అధికారులు మాట్లాడుతూ రైతులు విత్తన కొనుగోళ్లలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, పంట కాలం పూర్తయ్యే వరకు రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు. రైతులు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు సిఫారసు మేరకే వాడాలని సూచించారు. సేంద్రీయ వ్యవసాయం, ఆయిల్ ఫామ్ సాగు, వరి, పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు, ఎరువుల వినియోగం, పచ్చి రొట్ట ఎరువుల వినియోగం వంటి అంశాలను రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ కెవికె ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వర్ రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు హుజురాబాద్ సునీత, వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, ఉద్యాన అధికారి మంజువాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రాజేష్, మహేందర్, రాంప్రసాద్, అర్చన, అమృత్, పిఏసిఎస్ డైరెక్టర్ కడిపికొండ తిరుపతి, రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్, జగ్గారెడ్డి ల దిష్టి బొమ్మ ల దహనం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులు సిఎం రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ ల దిష్టిబొమ్మలను బుధవారం హుజురాబాద్ పట్టణ అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధనకై పోరాటం చేసిన ఉద్యమ బిడ్డ ఈటల రాజేందర్ అని, పేదల కొరకు కొట్లాడే ఈటల రాజేందర్ నాయకుని పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా ఈటల రాజేందర్ కి క్షమాపణ చెప్పాలని అన్నారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నల్ల సుమన్, రావుల వేణు, పోతుల సంజీవ్, ముచ్చ సమ్మిరెడ్డి, కాశిరెడ్డి మహేందర్ రెడ్డి, మండల సాయిబాబా, కొలిపాక శ్రీనివాస్, గుద్దేలుగుల సమ్మన్న, గంట సంపత్, వొడ్నాల విజయ్, యాల్ల సంజీవ రెడ్డి, మునిగంటి నాగరాజు, బొరగాల సారయ్య, అంకతి వాసు, హృతిక్ గౌడ్, అజయ్, కొండల్ రెడ్డి, రాజిరెడ్డి, రాపాక రాజు, భాస్కర్ యాదవ్, రాజేష్, కన్నా, కొడిమ్యాల పవన్, రాజు, అఖిల్, లాలు ప్రసాద్, ఎండి. బాబర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేతలు దిగజారి మాట్లాడుతున్నారు

**-- బిజెపి ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్**

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కాంగ్రెస్ నాయకులు దిగజారి మాట్లాడుతున్నారని, ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని బిజెపి కమలాపూర్ మండలం ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ అన్నారు. ఎంపి ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పరిపాలన చేతకాక ప్రజల ఆగ్రహానికి కాంగ్రెస్ నేతలు బలైపోతున్నారని విమర్శించారు. ఈటల రాజేందర్ ప్రజాపక్షాన మాట్లాడుతుంటే కాంగ్రెస్ నేతలు ప్రెస్టేషన్ కి గురవుతున్నారని తెలిపారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎగ్జిట్ పొలిటికల్ ఎనలిస్ట్ జగ్గారెడ్డి లాంటి వారు ఈటలపై వొ ఖ ర ం గ ా త ె ా న్నా ర ని విమర్శించారు. ఈటల రాజేందర్ స్థాయిని కాంగ్రెస్ నేతలు అంచనా వేయలేరని, ఆయన పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని భూపతి ప్రవీణ్ తెలిపారు.



## బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన చింతల్లపల్లి వెంకట్ రెడ్డి అనారోగ్యానికి గురై ఆపరేషన్ జరుగగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బుధవారం వారిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ అజ్జు, మాజీ సర్పంచ్ చిందం రమేష్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, బిఆర్ఎస్ నాయకులు రాములు, జలపతి రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్ ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన ఉమ్మెంతల



లక్ష్మారెడ్డి కుమారుని వివాహం వేములవాడలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరుగగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ అజ్జు, సర్పంచులు చిందం రమేష్, గుంటి శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 1,01,116 అందజేత

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నిర్మించిన అభయాంజనేయ



స్వామి ఆలయ అభివృద్ధి కోసం రిటైర్డ్ టీచర్ పిల్లల నారాయణ భార్య కీ.శే. వీరలక్ష్మి రూ. 1,01,116 ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు సమక్షంలో విరాళంగా అందజేశారు. ఈ ఆలయంలో మే 19న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం జరగనుంది. విరాళం అందజేసిన పిల్లల నారాయణను ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు, రిటైర్ టీచర్ నారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అవయవదానం తో నలుగురికి ప్రాణం పోసిన మనెమ్మ

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి మనెమ్మ (47) గత శనివారం మమిడాలపల్లి గ్రామ శివారులో రోడ్ పై వరిధాన్యం వద్ద ఉండగా ప్రమాదవశాత్తూ లారీ ఢీకొట్టి తీవ్రగాయాల పాలు కాగా చికిత్స పొందుతూ సోమవారం బ్రెయిన్ డెడ్ కాగా భర్త సమ్మిరెడ్డి, కుమారులు ఆమె అవయవాలైన కిడ్నీలు, లివర్, ఊపిరితిత్తులు, కళ్ళుదానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు.

## సూర్యకాంత్ ను పరామర్శించిన అటవీ అధికారి మంగిలాల్

*గంగారం మే 14(ప్రభాతవార్త*

గంగారం మండలంలోని కోడిశాల మిట్ట గ్రామంలో ఆకుల సేకరణకు వెళ్లి అడవి దున్న దాడిలో గాయపడిన సూర్యకాంత్ ను గంగారం అటవీ రేంజ్ అధికారి మంగిలాల్ బుధవారం పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం ను త్వరగా వచ్చేలా కృషి చేస్తానని అన్నారు,

# 5058 మందికి సింగరేణి పెన్షన్‌లు నిలిపివేసిన సిఎంపిఎఫ్ అధికారులు

- మానవత దృక్పథంతో తిరిగి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి.
- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణుమాధవ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సిఎంపిఎఫ్ అధికారులు 5058 మందికి సింగరేణి పెన్షన్‌లు నిలిపివేశారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణుమాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, మరణించిన వారి కుటుంబ సభ్యులు లైఫ్ సర్టిఫికేట్ సమర్పించని వారు 5058 మంది ఉన్నారని, వీరికి పెన్షన్లు నిలిచి పోయాయని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 మార్గదర్శనం అనుసరించి సింగరేణి వ్యాప్తంగా కనీస పెన్షన్ రూ.1000 తీసుకునేవారు ఎంత మంది మొత్తం పెన్షనర్లు ఎంత మంది పెన్షన్ ఆగిపోయిన వారు ఎంత మంది ఉన్నారని, గోదావరిఖని, కొత్తగూడెం ప్రాంతీయ కమిషనర్లకు ఆర్‌టిఐ కింద లేఖ వ్రాయగా సమాచారం ఇచ్చారని ఆయన తెలిపారు.



సిఎంపిఎఫ్ అధికార లుఇచ్చిన సమాచారం ప్రకారం సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం 1998 ప్రకారం చెల్లిస్తున్నారని, ఈ పెన్షన్ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ప్రధాన కార్యాలయం ఝార్ఖండ్ రాష్ట్రంలోని ధన్ బాద్ పట్టణంలో ప్రధాన కార్యాలయం కలదని తెలిపారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో గోదావరిఖని, కొత్తగూడెంలో ప్రాంతీయ కమిషనర్ల పరిధిలో మార్చి 31, 2015 నాటికి గోదావరిఖని ప్రాంతీయ కమిషనర్ పరిధిలో 6215 మందికి, కొత్తగూడెం ప్రాంతీయ కమిషనర్ పరిధిలో 2134 మొత్తం 8349 మందికి కనీస పెన్షన్ రూ.1000 చెల్లిస్తున్నారని, సింగరేణి వ్యాప్తంగా గోదావరిఖని ప్రాంతీయ కమిషనర్ కార్యాలయం నుంచి 64,276 మందికి, కొత్తగూడెం రీజియన్‌లో 18,111 మొత్తం 82,387 మంది ప్రతి నెలా సింగరేణి పెన్షన్ పొందుతున్నారని, ప్రతి నెల గోదావరి ఖని రీజనల్ కమిషనర్ పరిధిలో రూ. 59,85,58,736 కోట్లు, కొత్తగూడెం రీజనల్ కమిషనర్ పరిధిలో రూ. 20,06,15,726 కోట్లు మొత్తం రూ. 79,91,74,462 చెల్లిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. లైఫ్ సర్టిఫికెట్ సమర్పించక పోవడంతో గోదావరిఖని కమిషనర్ పరిధిలో 3,240 మందికి, కొత్తగూడెం పరిధిలో 1,818 మందికి మొత్తం 5,058 మందికి పెన్షన్ ఆగిపోయిందని, లైఫ్ సర్టిఫికేట్‌లు పెన్షనదారులు ఎందుకు సమర్పించలేదో కారణాలు ఏమైనప్పటికీనీ మానవతా దృక్పథంతో ఆలోచన చేసి తిరిగి వారికి పెన్షన్‌లు పంపిణీ చేయాలని ఆయన అధికారులను కోరారు.

## యావత్ కార్మిక వర్గం కేంద్ర ప్రభుత్వ చర్యలను తిప్పికొట్టాలి

సింగరేణి కార్మిక సంఘాల జెఎసి నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా విభజించి, కార్మికుల హక్కులను కాలరాయడానికి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యలను యావత్ కార్మిక లోకం తిప్పి కొట్టాలని, దీని కోసం ఈ నెల 20న తలపెట్టిన ఒక్కరోజు టోకెన్ సమ్మెలో ప్రతి కార్మికుడు కూడా భాగస్వామ్యమై సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 కృషి భవన్‌లో ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ అధ్యక్షతన బుధవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జెఎసి నాయకులు కొరిమి రాజ్‌కుమార్, శంకర్ నాయక్, తుమ్మల రాజారెడ్డి, మిర్యాల రాజారెడ్డి మాట్లాడుతూ తమ హక్కులను కోల్పోతే ఏ కార్మికుడు గాని, సంఘం గాని యజమాన్యాన్ని ప్రశ్నించే అవకాశం లేకుండా కార్మికులు వెట్టి చాకిరి చేయాల్సి వస్తుందని, సంస్థ మనుగడ దెబ్బ తింటుందని, చివరికి సంస్థ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. సంస్థను, కార్మిక హక్కులను కాపాడుకోవడానికి సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని కార్మికుల ఐక్యతను చాటి సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు రాజారత్నం, జిగురు రవీందర్, గంధం సాంబశివ రావు, తిరుపతి, ఆవుల రవికుమార్, శంకర్, శ్యాంసన్, ఇమ్రాన్ పాషా, రవీందర్, రాజ్ కుమార్, పోశం, వెంకటేష్, మల్లేష్, విజయ్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరానికి దరఖాస్తులు

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో నీ మల్యాల మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ లో ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశాల కోసం ఈనెల 5నుండి 20వ వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు పదో తరగతి పాసైన విద్యార్థులు ఆన్లైన్లో ఉచితంగా అప్లై చేసుకోవచ్చుని,ఎంపీసీ, బైపిసి,సీఈసీ, ఎంఈసిలో ప్రతి గ్రూపులో గల 40 సీట్లు ఉంటాయని విద్యార్థిని విద్యా ర్థులు త్వరగా ఆన్లైన్లో అప్లై చేసుకుని అడ్మిషన్ పొందగలరని, విద్యార్థిని విద్యార్థులు సూచించారు అప్లై చేసుకున్న విద్యార్థులకు 26వ తేదీన మెరిట్ లిస్ట్ కాలేజీ నందు ప్రదర్శిస్తారు. 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు సెలెక్ట్ అయిన విద్యార్థుల యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేస్తారు. కాలేజీలో అడ్మిషన్ పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు జూన్ రెండవ తేదీ నుండి క్లాసులు ప్రారంభం అవుతాయి ఆయన తెలిపారు. విద్యార్థినిలకు ఉచిత హాస్టల్ సౌకర్యం కలదని తెలిపారు.

## ఐబి కాంప్లెక్స్ గదుల నిర్మాణానికి భూమి పూజ

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



సుల్తానాబాద్ పట్టణంలోని ఐబి చౌరస్తా నుంచి రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఆర్ అండ్ బి గదులను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తగా గదుల నిర్మాణానికి బుధవారం రోజున స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐబీ చౌరస్తా నుంచి గట్టుపెల్లి రోడ్డు వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమాలతో పాటు నూతన రోడ్డు నిర్మాణ పనుల నేపథ్యంలో ఐబి చౌరస్తా నుంచి ఉన్న వాణిజ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదులను నిర్మిస్తున్నామని అన్నారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరించి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ అధికారులతో పాటు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్ , గాజుల రాజమల్లు, అబ్బాయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆటో డ్రైవర్‌కు ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు ఎండి.అతరొద్దిన్



కిరాయికి ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతని ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫైనాన్స్‌లో సొంత ఆటో కొనుక్కోవడానికి డౌన్ పేమంట్‌గా 30వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని విహెచ్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా అందించారు. గోదావరిఖని ఐబి కాలనీలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ అధికారి ప్రతినిధి ఎండి.జావిద్ పాషా, అంతర్గాం మాజీ జడ్పిటిసి ఆముల నారాయణల చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, నాయకులు బక్కి కిషన్, పొలాడి శ్రీనివాస రావు, రొడ్డ సంపత్, నాగుల మోహన్ రావు, అడ్డగట్ల గోపి, కొయ్యడ రమేష్, నూతి రాజ్ కుమార్, ఖాజా మొయినుద్దీన్ తహసీన్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## వన్ నేషన్ వన్ ఎలక్షనపై అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త:




గోదావరిఖనిలోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షనపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ సోమారపు లావణ్య హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంతో సమయంతోపాటు తక్కువ ఖర్చుతో ఎన్నికల నిర్వహించవచ్చునని తెలిపారు. స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు దోహదపడుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సఖ్యత పెరిగి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని వివిధ వర్గాలకు చెందిన విద్యా వేత్తలతో ఒకే నేషన్ ఒకే ఎన్నికపై వారి అభిప్రాయాలను చర్చాగోష్టి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కవాటి రాజగోపాల్, సుల్వ లక్ష్మీనారాయణ, కాసిపేట శివాజీ, పెద్దపల్లి రవీందర్, మహావాది రామన్న, అడ్వకేట్ సీతకారి చంద్రశేఖర్, గోపగోయిన నవీన్, సాగి కిషన్ రావు, కిరణ్ తదితరులున్నారు.

## మెగాజాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన సిపి

గోదావరిఖని, ప్రభాతవార్త:



నోబెల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ అసోసియేషన్, సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 18న గోదావరిఖనిలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను రామగుండం కమిషనరేట్‌లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్, సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ బుధవారం ఆవిష్కరించారు. నిరుద్యోగ యువతీ, యువకుల కోసం దాదాపుగా 100 పైగా కంపెనీలలో 3వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రామగుండం సిపి అంబర్ కిషోర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ రాజు, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేందర్, సింగరేణి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి తదితరులున్నారు.

## బదిలీపై వెళుతున్న అధికారికి ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిలో గ్రూప్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించి బదిలీపై కొత్తగూడెం ఏరియా కార్పొరేట్‌కు వెళ్తున్న చంద్రశేఖర్‌ను గని మేనేజర్ రవి కిరణ్, ఇతర అధికారులు, ఉద్యోగులు, యూనియన్ల నాయకులు బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు ఉద్యోగులు వారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి, డివైపిఎం శ్యాంప్రసాద్, అన్ని యూనియన్ల నాయకులు, వకీలుపల్లి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బజారు హమాలీలతో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్స్ ఆవిష్కరణ

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో బజారు హమాలీలతో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ను ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గంగిపల్లి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అమాలి కార్మికులు మే 20వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నా తరువాత కార్మికులకు పొట్ట కొట్టే చట్టాలను తీసుకు వచ్చిందన్నారు. పూర్వకాలంలో పోరాడి సాధించుకున్న కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్ని స్తోందని అన్నారు. దిన్ని నిరశిస్తూ మే 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని కేంద్ర రాష్ట్ర సంఘాలు పిలుపు నిచ్చాయి అని తెలిపారు. నాలుగు లేబర్.కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది. కార్మికుల సమష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది. ఉద్యోగ భద్రత, ఉపాధి భద్రత కోల్పోతారని ఆవేదన చెందారు. కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చెయ్యబడుతుందన్నారు. 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ 26000 రూపాయలు ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించి బోనస్, ప్రావిడెంట్ ఫండ్ ఇవ్వాలని కోరారు. హమాలీలకు ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని యూనియన్ పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలి చేయాలి. ఉచిత విద్య వైద్యం , నీరు మరియ . అందరికీ గృహ నిర్మాణ వసతి కల్పించడం తదితర అంశాలపై ఈ సమ్మె నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమం లో శ్రీనివాస్ శేఖర్ పెద్ది రవి కనకరాజు భూమయ్య అంజయ్య రమేష్ అశోక్ కనుకయ్య తిరుపతి పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

చొప్పదండి, ప్రభాతవార్త:



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ మేరకు గ్రామంలోని గౌడ సామాజిక వర్గం ఘనంగా ఎల్లమ్మ పట్నాలను నిర్వహించగా ఆయన పాల్గొని ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన అనాదిగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు తమ కు ఎలాంటి అవసరాలు ఉన్న నేరుగా కలవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమళ్ళ గంగయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిగాల చందు గౌడ్ మునిగాల సుధాకర్ గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు గౌడ సామాజిక వర్గం పాల్గొన్నారు.

## చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రిలో ఊయల ప్రారంభం

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉయ్యాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనాథగా పడే శిశువులను రక్షించడానికి వారికి ఆశ్రయం కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజగోపాల్ రావు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు , ఎంపీఓరాజ్ గోపాల్ రావు, ఏపీఎం నర్మదా, ఐసిడిఎస్ గంగాధర ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగ రాణి మండలమెడికల్ ఆఫీసర్ శ్రీ కీర్తన, శిక్షణ ఎస్ఐమనీషా, ఆస్పత్రి సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ డి శ్రీదేవి డి సి పి ఓదుర్దన పర్వీన్, శిశుగృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ కవిత, రాజేష్, కౌన్సిలర్ పుష్పలత పాల్గొనారు.

## కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 20 నుండి 22 వరకు జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు, బుధవారం జయంతి ఉత్సవాల నిర్వహణపై కొండగట్టు ఆలయ ప్రధాన కార్యాలయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి వివిధ శాఖల అధికారుల తో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు, జయంతి సందర్భంగా మూడు రోజులపాటు తెలంగాణ రాష్ట్రం తో పాటు పొరుగు రాష్ట్రాల నుండి కూడా దీక్ష స్వాములు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు, చిన్న జయంతి సందర్భంగా చేపట్టిన ఏర్పాట్ల తో పాటు వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నందు నఅదనంగా ఏర్పాట్లపై దృష్టి సారించాలన్నారు, ముఖ్యం గా ఆలయ పరిసరాల లోపారిశుద్ధం లోపం లేకుండా, భక్తులకు నీటి సమస్య రాకుండా, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా భక్తుల రద్దీకి తగ్గట్టు ఎప్పటికప్పుడు సీరియస్ గా





జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు, వైద్య శిబిరాలు, చలివేంద్రాలు, భక్తులకు ప్రసాద ,దర్శన టికెట్ల కౌంటర్లు అందుబాటులో ఏర్పాటు చేయాలన్నారు, కోనేరు, మాల విరమణ, కేశఖండన కేంద్రాల వద్ద పటిష్టమైన భారీకేటింగ్ తో పాటు భద్రత ఏర్పాట్లను చేపట్టాలన్నారు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, కొండగట్టు అంజన్న స్వామి వారి సన్నిధిలో దీక్షలు చేపట్టిన స్వాములు తిరిగి దీక్షలు విరమణకు ఇక్కడికి రావడం ఆనవాయితీగా వస్తుందని, సుదూర ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా వస్తుంటారని, ఆలయ అధికారులు వివిధ శాఖల అధికారులు భక్తులకు అందుబాటులో ఏర్పాట్లను చేసి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు, జయంతి ఉత్సవాలకు ఎ టువంటి ఆటంకం కలగకుండా భారీ ఎత్తున పోలీసులను నియమిస్తున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు, అంతకుముందు ఆలయంలో జయంతి సందర్భంగా ఏర్పాట్లను కలెక్టర్ ,ఎస్పీ, ఎమ్మెల్యే ఆలయ అధికారులతో కలిసి పరిశీలించారు, కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ, ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, జగిత్యాల డిఎస్పి రఘు చందర్ , మల్యాల సిఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్, మల్యాల తహసిల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి, ఎంపీ ఓ ప్రవీణ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## వైద్య చికిత్సకు 3 లక్షల ఎల్వోసి అందజేత

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలం నూక పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఆలకుంట నవీన్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చేరగా, అక్కడ మె రుగైన వైద్య చికిత్స కోసం వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను సంప్రదించడంతో ,స్పందించిన ఎమ్మెల్యే వెంటనే నవీన్ కు ఖరీదైన వైద్య చికిత్స జరిపేందుకు గాను ప్రభుత్వం నుండి రూ, 3 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు, ఈ మేరకు ఎల్వో సి ప్రతిని బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ క నకుంట్ల జలంధర్, మాజీ జెడ్పిటిసి మారంపల్లి లక్ష్మణ్, నాయకులు మిలిటరీ శ్రీనివాస్, లక్ష్మణ్, భూమేష్, సుధాకర్, రాజేష్ పాల్గొన్నారు.

## అమరవీరుడికి లంబాడిపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ

మల్యాల, ప్రభాతవార్త:



దేశ రక్షణలో పోరాడి, పాకిస్తాన్ కుట్ర పూరిత దాడుల కు బలైన తెలుగు రాష్టానికి చెందిన అగ్ని వీర్ జవాన్ మురళి నాయక్ కు మల్యాల మండలం లంబాడి పెల్లి గ్రామంలో ప్రజలు, యువకులు సంతాపంతెలుపుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు, కార్య క్రమం లో గ్రామానికి చెందిన మిల్కూరి మల్లారెడ్డి, పత్రి కోటేష్, వెంకీ, సాయి, వెంకన్న, వీరేందర్, రాజేష్, శ్రీనివాస్, తిరుపతి చంద్రయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిపల్లిలో విద్యుత్ షాక్ తో బర్రె మృతి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన నందేల్లి లక్ష్మారెడ్డి అనే రైతుకు చెందిన బర్రె విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. మంగళ వారం సాయంత్రం విచిన గాలి దుమారానికి స్థానిక రైతు వేదిక సమీపంలో విద్యుత్ తీగలు తెగి పడడంతో, మేత మేస్తూ వెళ్లిన బర్రె విద్యుత్ తీగలు తగిలి మృతి చెందినట్లు రైతు లక్ష్మారెడ్డి తెలిపారు. దాదాపు 70 వేల విలువగల బర్రె మృతి చెందడం తో రైతు లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులు, రెవెన్యూ సదస్సుల పరిశీలన

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలం బుధవారం రోజున దెగావత్ తండాలో రెవెన్యూ సదస్సులు చేపట్టగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి కింద నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. భూ భారతి కింద రెవెన్యూ సదస్సుల్లో భాగంగా రుద్రంగి మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయగా, ఆయా గ్రామాల్లో సదస్సులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రుద్రంగి మండల పరిధిలోని దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. అనంతరం ప్రజల భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం తీసుకువచ్చిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన.ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. రుద్రంగి మండలంలోని గైదిగుట్ట తండాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ గ్రామం పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక కాగా, 44 ఇండ్లు మంజూరయ్యాయి. 23 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వస్తున్న ఆర్థిక సహాయాన్ని పొందాలని పేర్కొన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నటరాజ్, ఎంపీఓ సుధాకర్, రెవెన్యూ అధికారులు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ బంద్ విజయవంతం

### - వ్యాపార, వాణిజ్య వర్గాలకు కృతజ్ఞతలు తెలిపిన అఖిల పక్ష నేతలు

వేములవాడ, ప్రభాతవార్త.





రాజన్న ఆలయం మూసివేతపై అఖిల పక్ష నేతలు ఇచ్చి పిలుపు మేరకు బుధవారం వేములవాడ బంద్ విజయవంతం అయ్యింది. బంద్ నేపథ్యంలో వ్యాపారస్తులు పట్టణంలో దుకాణాలను మూసివేశారు. రాజన్న ఆలయం ముందు బద్ది పోచమ్మ ఏరియా, పోలీస్ స్టేషన్, కాలేజీ రోడ్డు, కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దుకాణాలను మూసి ఉంచారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బంద్‌కు సహకరించిన వ్యాపార, వాణిజ్య వర్గాలకు సంబంధించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియంతృత్వ ధోరణితో ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా రెండు సంవత్సరాలు దేవాలయం మూసివేస్తా అనుకోవడం దురదృష్టకరమని అన్నారు. దేవాలయ సముదాయంలో ఉన్న హిందూ విగ్రహాలను వైశాల్యంలో భాగంగా తొలగిస్తామనడం రాజన్న భక్తులకు, హిందుత్వవాదులకు తీవ్ర నిరాశ కలిగిన అంశం అన్నారు. దేవాలయ ప్రాంగణంలో సమాధి ఉండొచ్చా అని వాస్తు నిపుణులను, దేవాదాయ శాఖ అధికారులను ప్రశ్నించారు. ఆలయంలో ఉన్న దర్గా గురించి ఆలోచన చేయక దానిపై చర్చించక హిందూ విగ్రహాలను తొలగించి అభివృద్ధి చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధి విషయంలో బంద్ ప్రజాభిప్రాయాన్ని వ్యక్తం చేసిందని అన్నారు. దేవుళ్ల విగ్రహాలను తొలగిస్తూ అభివృద్ధి చేస్తాంటే హిందూ సంఘాలు, రాజన్న భక్తుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# వేములవాడ వార్త

## బీరప్ప కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ రూరల్ మండలం నమిలి గుండుపల్లి, బాలరాజ్ పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్రీ బీరప్ప కామరతి స్వామివార్ల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం బాలరాజు పల్లి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రభుత్వ విప్ ప్రారంభించారు..స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మా బైలెల్లి నాదో...

### - నాగారంలో ఘనంగా పోచమ్మ బోనాల జాతర

కొనరావుపేట, ప్రభాతవార్త:



మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో గ్రామ దేవత నల్ల పోచమ్మ బోనాల జాతర గురువారం ఘనంగా జరిగింది. మాల మహానాడు సంఘ సభ్యులు ఇంటింటి నుంచి బోనం తీశారు. ఈ సందర్భంగా పోతరాజుల ఆట పాటల నడుమ బోనాలను ఊరేగించారు. అనంతరం అమ్మవారి బోనాలను సమర్పించారు. బోనాల జాతరలో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

కొనరావుపేట, ప్రభాతవార్త:




కొనరావుపేట మండల కేంద్రానికి చెందిన పోకల నారాయణ తల్లి అనారోగ్యంతో ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రత్నాకర్, నిమ్మపల్లి ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి రాజయ్య, నాయకులు సత్తయ్య, చంద్రయ్య, వెంకటేష్, గోసుకుల రవి, వెంగళ శ్రీకాంత్ గౌడ్ తదితరులున్నారు.

# శుభకార్యంలో ప్రభుత్వ విప్

చందుర్తి మే 14 ప్రభాతవార్త:

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో బుధవారం జరిగిన వంగ సత్తయ్యపద్మ ల కూతురు వంగ లహరిక ప్రవీణ్ నిశ్చితార్థ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై నూతన జంటను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మాజీ సర్పంచి అమర బండ శ్రావణ్ నాయకులు అమర బండ సాయి, గంట మల్లేశం,మ్యాకల పర్శరాములు, కోరుట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలకు హాజరైన చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు బోయినీ చంద్రయ్య కూతురు వివాహం రుద్రంగిలో బుధవారం జరగగా ఈ వేడుకకు, రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిలగాని ప్రశాంత్ సోదరుడు ప్రవీణ్ వివాహం రుద్రంగిలోని శుభం గార్డెన్ లో జరుగగా ఈ వివాహ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ స్వరూప మహేష్, గ్రామశాఖ అధ్యక్షులు కమలాకర్, నాయకులు మంచే రాజేశం, కంటే రెడ్డి, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, గెంటె ప్రశాంత్, నేవురి నరేష్, పిట్టల రాజు, దశరథం, నరేందర్, విజయ్, మర్రిగడ్డ నరేష్, రాగుట్ల నరేష్, కదాసు లక్ష్మణ్, ఏస తిరుపతి, ఏనుగుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అర్థం చేసుకోండి... అభివృద్ధి సహకరించండి

**- అన్ని వర్గాల ప్రజల ఆలోచనలను పరిగణలోకి తీసుకుంటాం**

వేములవాడ, ప్రభాతవార్త:



అర్థం చేసుకోండి... ఆలయాభివృద్ధి సహకరించండి అని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆలోచనలను పరిగణలోకి తీసుకొని ఆలయ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి, మంత్రులు వచ్చి భూమి పూజ చేసిన విషయాన్ని మరిచిపోవద్దని అన్నారు. ఆలయ నిర్మాణం నా వ్యక్తిగతం కాదని మాట్లాడారు. గతంలో రంగు రంగుల బ్రోచర్లు చూపించి పదేళ్ల కాలయాపన చేసి ఇక ఇటుక కూడా తీయని వాళ్లను భుజం పైకి ఎత్తుకొని అభివృద్ధి చేసే వాళ్లను నిందించడం సరికాదని అన్నారు. శృంగేరి పీఠాధిపతుల నిబంధనల ప్రకారమే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ విషయంలో ఎటువంటి అపోహ వద్దని అన్నారు. ప్రభుత్వ పెద్దలు, ఆలయ పండితులు, శృంగేరి పీఠాధిపతులు అందరితో చర్చించి ఎలా అభివృద్ధి చేస్తే బాగుంటుందనే విషయంపై ఒక క్లారిటీ వచ్చిన తర్వాతనే అభివృద్ధికి ముందుకు వస్తున్నామని చెప్పారు. ముందుగా 76 కోట్ల రూపాయలతో ఆల య అభివృద్ధి చేపడు తామని అన్నారు. త్వర లోనే బ్రిడ్జి నిర్మాణం, రోడ్ల విస్తరణ ఉంటుందని అన్నారు. అభివృద్ధికి అడ్డు పడి రాజన్న భక్తుల మనో భావాలు దెబ్బ తీయకుండా ఉండాలని అన్నారు. ఎంతో మంది ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా అభివృద్ధి విషయంలో మీరు ముందుకు పోండని సూచిస్తు న్నారని అన్నారు. ఆలయ విస్తరణ విషయంలో చేస్తున్న ప్రయత్నాన్ని స్వాగతించకుండా అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. త్వరలోనే టెండర్లను పిలుస్తామని, ఆలయన పనులు ప్రారంభించే ముందు పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల ద్వారానే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని పదే పదే చెబుతున్న ఆలయ డబ్బులు, డిపాజిట్లు వాడకూడదని లేని పోని మాటలు మాట్లాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. రాజన్న ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలలో ప్రతినిత్యం దూప దీప నైవేద్యాలు, పూజలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. అభివృద్ధికి అన్ని పార్టీల నాయకులు, ప్రజలు, వ్యాపారస్తులు, భక్తులు సహకరించాలని కోరారు.

## 20 రోజుల హుండీ ఆదాయం రూ.1 కోటి 65లక్షలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం 20 రోజుల హుండీ ఆదాయం 1కోటి 65లక్షల 84వేల 607 రూపాయలు వచ్చిందని ఈఓ కె.వినోద్ తెలిపారు. బుధవారం రాజన్న ఆలయ హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఆలయ ఈఓ కె.వినోద్, కరీంనగర్ సహాయ కమిషనర్ కార్యాలయ అధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయ ఉద్యోగులు, శ్రీ రాజరాజేశ్వర సేవ సమితి వారిచే హుండీ లెక్కింపు చేపట్టారు. కాగా హుండీ ఆదాయం 1కోటి 65లక్షల 84వేల 607 రూపాయలు వచ్చిందని, బంగారం 204 గ్రాముల 500 మిల్లీ గ్రాములు, వెండి 13 కిలోల 200 గ్రాములు సమకూరిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌పిఎఫ్, హోంగార్డులు భద్రత చర్యలు చేపట్టారు.

# పెద్దపల్లి జిల్లాకు ర్యాంకుల పంట



పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థలో పెద్దపల్లి జిల్లాకు ర్యాంకుల పంట పండిరది. ఏప్రిల్ మాసంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సెక్షన్‌లకు, సబ్ డివిజన్ లకు, డివిజన్‌లకు, జిల్లాలకు ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ›చెర్మన్ అండ్ మేనేజింగ్ ›డెరెక్టర్ వరుణ్ రెడ్డి కంపెనీ, పూర్వపు జిల్లాల వారిగా ర్యాంక్స్ ను ప్రకటించారు. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాకు అత్యధిక ర్యాంకులు వచ్చినందుకు ఎస్ఇ మాధవ రావు సంతోషం వెలిబుచ్చారు. ఈ విజయం అందరి సమష్టి కృషితోనే సాధ్య మైనదని, కంపెనీలో పెద్దపల్లి జిల్లా 2వ ర్యాంక్ సాధించిందని తెలిపారు. రూరల్ సెక్షన్ విభాగంలో 1,2,3,4,5 వ ర్యాంక్స్‌ను పెద్దపల్లి జిల్లా సెక్షన్‌లు కైవసం చేసుకున్నాయని తెలిపారు. వాటిలో కాట్నపల్లి 1, బసంత్ నగర్ 2, అంతర్గాం 3, ఖిలావనపర్తి 4, ఎలిగేడు 5వ ర్యాంక్స్‌ను సాధించాయని తెలిపారు. అర్బన్ సెక్షన్స్‌లో పెద్దపల్లి టౌన్ 5వ ర్యాంక్ సాధించిందని, సబ్ డివిజన్ రూరల్ విభాగంలో1వ ర్యాంక్ సుల్తానాబాద్ ఎడిఇ శ్రీనివాస్‌కి, 5వ ర్యాంక్ ధర్మారం ఎడిఇ విజయ్ గోపాల్ సింగ్‌కు దక్కిందని తెలిపారు. డివిజన్‌లలో పెద్దపల్లి డిఇ అదను ఛార్జ్ రవి 1వ ర్యాంక్ సాధించారని తెలిపారు. ఎఇ, ఎడిఇ సబ్ ఇంజనీర్స్, అకౌంట్స్ స్టాఫ్ అందరి కృషి వల్లనే పెద్దపల్లి డివిజన్ 1వ ర్యాంక్ వచ్చిందని డిఇ టెక్నికల్ బి.రవి ధన్యవాదాలు తెలిపారు. 16 జిల్లాలలో పెద్దపల్లి జిల్లాకి 2వ ర్యాంక్ రావడానికి కృషి చేసిన ప్రతీ ఉద్యోగికి సర్కిల్ తరుపున సూపరింటెండిరగ్ ఇంజనీర్ మాధవరావు కృతజ్ఞతలు తెలియజేశారు. పూర్వపు కరీంనగర్ జిల్లాలో రూరల్ సబ్ డివిజన్‌లలో శ్రీరాంపూర్ ఎడిఇ మధుకర్‌కు ర్యాంక్ దక్కింది. పూర్వపు కరీంనగర్ జిల్లాలో సబ్ డివిజన్ అర్బన్‌లో రామగుండం ఎడిఇ రమేష్‌కి ర్యాంక్ దక్కింది. ముమ్ముందు కూడా అందరూ కష్టపడి పెద్దపల్లి జిల్లాకు ఇంకా మంచి ర్యాంక్‌లు తీసుకురావాలని, ఎన్‌పిడిసిఎల్‌ను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్దామని ఎస్ఇ మాధవ రావు కోరారు.

## ముప్పిరితోటలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

ప్రభాతవార్త ఎలిగేడు:



పురాతన దేవాలయమైన ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు వెంకటేశ్వర స్వామి పురవిధులనుండి ఊరేగింపు అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి ల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తమ ముక్కుల్ని చెల్లించుకున్నారు అనంతరం భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు.

## డబల్ రోడ్డు, సెంట్రింగ్ లైట్స్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల గ్రామం నుండి శ్రీ మల్లికార్జున దేవస్థానం మీదుగా పెగడపల్లి వరకు వెళ్లే రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ మరియు డబుల్ రోడ్డు 14 కోట్లతో మంజూరు చేయించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి పూల గుచ్చం అందజేసి హృదయ పూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఓదెల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చీకట్ల మొండయ్య, మాజీ ఎంపీటీసీ బోడకుంట చిన్నస్వామి, తీర్థాల రాజారాం, ఓదెల మల్లన్న ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి,అల్లం సతీష్, దాసరి కోటి, పోతుగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## అత్తగారింటి వేధింపులకు వివాహిత బలి

**ముప్పిరి తోటలో విషాదఛాయలు**

ప్రభాత వార్త ఎలిగేడు:



వరకట్న దేదింపులకు తాళలేక ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన మద్దికుంట ప్రవళిక 25 ఈనెల 11న గడ్డి మందు సేవించగా కరీంనగర్లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు ఎస్సై కథనం ప్రకారం మృతురాలికి సిరిసిల్ల మండలం పెద్దూరు గ్రామానికి చెందిన మద్దికుంట ప్రశాంతతో 2023 లో వివాహం అయిందన్నారు వరకట్నం అనే పిశాచి అత్తవారి కుటుంబంలో మొలిచి అత్త శశికళ మామ రామచంద్రం ఆడపడుచు దీప్తులు అదనపు కట్నం కోసం వేధించడంతో తన పుట్టింటికి వచ్చిందన్నారు అత్తింటి వారు పెట్టే బాధలు గుర్తుకు వచ్చి గడ్డి మందు సేవించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు మృతురాలు తల్లి పూరెల్ల అంజలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి పోలీసులు తెలిపారు ప్రవళిక మృతి చెందడంతో ముగ్గురితోట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

## విద్యార్థులకు అవగాహన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్, నార్కోటిక్స్ పదార్థాల గురించి పెద్దపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావు బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ జి.జీవన్ రెడ్డి, కానిస్టేబుల్స్ ఎ.కృష్ణ, కె.దిలీప్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్తు తీగ తెగిపడి 25 గొర్రెల మృతి

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి**

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని మడక గ్రామంలో రాత్రి కురిసిన వర్షానికి, ఈదురు గాలులకు కరెంట్ వైర్ తెగి వేల్పుల రాజకొమురయ్య చెందిన 25 గొర్రెలు మృతి చెందిన విషయం తెలుసుకొని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రమాదం ఏ విధంగా జరిగిందో అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాజకొమురయ్యకి సంబంధించిన 14మేకలు,11గొర్రెలు కరెంట్ షాక్ తగిలి మరణించటం బాధాకరం అని అన్నారు సుమారు 5లక్షల ఆస్థి నష్టం జరిగింది అని అన్నారు విద్యుత్ శాఖ ఎస్ఈ తో మరియు వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ చాలా నిరుపేద కుటుంబం అని ఆ కుటుంబానికి నష్టపరిహారం అందే విధంగా కృషి చేయాలని కోరారు ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్,బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, నాయకులు నోముల ఇంద్రారెడ్డి,గొర్ల కుమార్, గోశిక లింగమూర్తి, సదారెడ్డి,క్రాంతి,మల్లయ్య, నరేష్,రవీందర్, ఐలయ్య,శ్రీధర్,సత్యనారాయణ రెడ్డి,కొమురయ్య,సమ్మయ్య,సదయ్య,రాజు,రవి,రమేష్,కనుకయ్య పాల్గొన్నారు

# స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దేందుకు భాగస్వామ్యులు కావాలి

- చెత్త రోడ్లపై వేస్తే జరిమానాలు తప్పవు
-పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఇనుప సామాను దుకాణ యాజమానికి రూ.20వేల జరిమానా

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్చ పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని, చెత్త రోడ్లపై వేస్తే జరిమానాలు తప్పవని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హెచ్చరించారు. పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్‌లో గల ఇనుప సామాను దుకాణ యజమానికి రోడ్డుపై చెత్త వేసినందుకు బుధవారం రూ. 20వేల విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలు మురికి కాలువలో గాని రోడ్లపై గాని చెత్త, ప్లాస్టిక్ కవర్లు వేసినట్లయితే జరిమానాలు తప్పవని అన్నారు. మీ ఇండ్లలో వెళ్లే తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందజేయాలన్నారు. పొడి చెత్తను ప్రతి మంగళవారం, శుక్రవారం తీసుకోవడం జరుగుతుందని, తడి చెత్త(కిచెన్ రూం నుండి వెళ్లే చెత్త) ప్రతిరోజు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మీవద్దకు వచ్చే మా వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బందికి సహకరించాలని అన్నారు. వార్డులో ఏమైనా



సమస్యలు ఉన్నట్లయితే మున్సిపల్ టోల్ ఫ్రీ నంబర్ 6303127484 కాల్ చేసినట్లయితే మీ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు అనిల్, ప్రదీప్, సాగర్, సురేష్ నాయక్ తదితరులున్నారు

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మీ నరసయ్య**

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని ఐకెపి సెంటర్ లో అకాల భారీ వర్షం మంగళవారం రాత్రి కురవడంతో ధాన్యం తడిసి ముద్దయ్యాయని అట్టి వాటిని వెంటనే కొనుగోలు చేయాలని టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మీ ్మ నరసయ్య ప్రభుత్వాన్ని కోరారు.ప్రత్యేక విపత్తుగా పరిగణించి ధాన్యం కొట్టుకుపోయిన రైతులకు నష్టపరిహారం సాయం అందించాలన్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట కోసి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన కుప్ప పోసిన ధాన్యం వరద పాలు కావడంతో రైతులు ఆర్థికంగా చాలా నష్టపోయారని తెలిపారు.తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మ్యాచర్ పేరుతో కాలయాపన చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన సిపిఐ జిల్లా కార్యదర్శి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం నిన్న కురిసిన అకాల వర్షాలు పడడం వలన ఆరు నెలలు కష్టపడి పండించిన పంట నీటిమట్టం కావడంతో రైతులు కంటతడి పెడుతున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు ఈ సందర్భంగా సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలు ద్వారా రైతులకు అనేక నష్టాలు జరుగుతున్నాయి అందుకని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని మరియు తడిసిన వడ్లకు ప్రభుత్వం రైతులకు ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఓదెల మండల కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి,మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాసరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళ ఆత్మహత్య

ప్రభాతవార్త కొనరావుపేట:

కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ బావి దూకి ఆత్మహత్యకు పాల్పడింది గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన సాసాల లక్షి ్మ 50 భర్త అంజయ్య తో పాటు కుటుంబ సభ్యులు గంబిరావుపేటలో తల్లి గారి ఇంట్లో ఉన్న చిన్న కోడలు శ్రీమంతానికి బుధవారం వెళ్లారు లక్షి ్మకి రెండు సార్లు కిడ్నీలో ఉన్న రాళ్ల కోసం ఆపరేషన్ చేశారు. లక్షి ్మని మంగళ పల్లెలోని ఇంటి వద్దనే ఉంచి చిన్న కోళ్ల సీమ అంతానికి కుటుంబ సభ్యులు వెళ్లారు. కాగా లక్షి ్మ మల్లారం మూలవాగులో ఉన్న వారి సొంత బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది మంగళపల్లి గ్రామానికి చెందిన జీవరత్నం ఆ ప్రాంతానికి వెళ్లి చూడగా మృతదేహం కనిపించింది ఇది గమనించిన జీవరత్నం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయమై కోనరావుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతికి గల కారణాలను పోలీసులు ఆరా తీస్తున్నారు మృతురాలికి భర్త అంజయ్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.

## ఐశ్వర్యకు ఘన స్వాగతం పలికిన స్థానికులు

ధర్మపురి ,ప్రభాతవార్త:



కొద్దిరోజుల క్రితం ఉత్తరాఖండ్ లో నిర్వహించిన ఏషియన్ ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల్లో పవర్ లిఫ్టింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన ధర్మపురి కి చెందిన శ్యామ్ రావ్ ఐశ్వర్య బుధవారం ధర్మపురి కి చేరుకోగా స్థానికులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు.స్థానిక దుర్గా కాలనీ వాసులతోపాటు స్థానిక యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెకు సన్మానం చేశారు. అనంతరం డీజే ఏర్పాటు చేసి స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ ,నంది విగ్రహాల మీదుగా ర్యాలీ నిర్వహించారు.అలాగే సిల్వర్ పథకం సాధించిన కమలాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి పూజిత, కాంస్య పథకం సాధించిన నక్కల పేట గ్రామానికి చెందిన భూక్య శ్రావణి లు తమ గ్రామాలకు చేరుకోగా ఆయా గ్రామాల్లోని యువకులు వారికి స్వాగతం పలికి వారిని అభినందించారు.

## పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న డా.బానోతు సారంగపాణి

*నల్లబెల్లి, మే 14, ప్రభాతవార్త*

మండలంలోని నారక్కపేట గ్రామంలో గత మూడు రోజుల నుండి చాలా వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ, భక్తి శ్రద్దలతో శ్రీపెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిపి డా.బానోతు సారంగపాణి, పాల్గొని మాట్లాడుతూ నారక్కపేటలో ముదిరాజ్ కులస్తులు సంఘటితమై గ్రామ ప్రజల సహకారంతో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేయడం శుభకరమని నారక్కపేట గ్రామంలో అన్ని కులాల ప్రజలు అన్ని వర్గాల వారి సహాయ సహకారాలతో ఇలవేల్పుగా కొలిచే దేవాలయాలు మరిన్ని నిర్మించుకునే లాగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ధర్మపురి వార్త

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి కాంతా కుమారి

గొల్లపల్లి , ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలంలోని భీం రాజ్ పల్లి గ్రామంలో బి బి కే ( భీం రాజ్ పల్లి బొమ్మెన కుమార్ ) ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ను ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి బుధవారం టాస్ వేసి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. యువతను ప్రోత్సహించేందుకు ఏర్పాటుచేసిన సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, బి బి కే ఫౌండర్ బొమ్మన కుమార్ ను కాంత కుమారి అభినందించారు. ఆయన చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 జట్లు టోర్నమెంట్ లో పాల్గొనిచుండగా అందరూ అద్భుతమైన ఆటను ప్రదర్శించాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తద్వారా యువత ఆరోగ్యంగా ఉంటారని యువత క్రీడలపై దృష్టి సారించాలన్నారు. క్రీడల్లో యువత రాణించి రాష్ట్రానికి దేశానికి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బి బి కే ఫౌండర్ బొమ్మన కుమార్, గ్రామ పెద్దలు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యంతో పాటు మక్కలను కొనుగోలు చేయాలి

**సిపిఐ జిల్లా సభ్యుడు సునీల్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



అకాల భారీవర్షం మంగళవారం రాత్రి కురవడంతో ధాన్యం, మక్కలు తడిసి ముద్దయ్యాయని అట్టి వాటిని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా సభ్యుడు కడారి సునీల్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రత్యేక విపత్తుగా పరిగణించి ధాన్యం కొట్టుకుపోయిన రైతులకు నష్టపరిహారం సాయం అందించాలన్నారు. ఆరుగాలం పండించిన పంట కోసి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన కుప్ప పోసిన ధాన్యం, మక్కలు వరద పాలు కావడంతో రైతులు ఆర్థికంగా చాలా నష్టపోయారని అన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మ్యాచర్ పేరుతో కాలయాపన చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు.

## కొనసాగుతున్న శిక్షణ శిబిరాలు

నర్మెట, మే 14 ప్రభాతవార్త :

విద్యార్థులకు వేసవి సెలవులలో ప్రత్యేక శిక్షణ నిమిత్తం జిల్లా యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాలు మండలంలోని ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్నాయి. కాగా, మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన శిక్షణా శిబిరాన్ని జిల్లా యువజన క్రీడల అధికారి బి. వెంకటరెడ్డి, రాకేష్ బుధవారం సందర్శించి విద్యార్థుల నుండి వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం కరాటే అవసరమని అన్నారు.

# పారిశుధ్య కార్మికుల సంక్షేమ మన అందరి బాధ్యత

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- ఎంపిడిఓలకు , సంబంధిత అధికారులకు శిక్షణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





గ్రామ పంచాయతీలలో మల్టీ పర్పస్ వర్కర్లుగా పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సంక్షేమం మనందరి బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో యూనిసెఫ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల భద్రత రక్షణ గౌరవం అంశంపై ఎంపిడిఓ లకు, సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన గ్రామాల పరిశుభ్రతకు, ప్రజల ఆరోగ్య భద్రతకు నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ పారిశుధ్య సిబ్బంది క్షేమం, కుటుంబ భద్రత చూడాల్సిన అవసరం మనందరిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని గ్రామాలలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ 2లైన ప్రతి పారిశుధ్య కార్మికునికి తప్పనిసరిగా ప్రమాద బీమా గ్రామ పంచాయతీ నిధుల నుంచి ప్రీమియం చెల్లించి తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎంజేజేబివై, పిఎంఎస్‌బివై పోస్టల్ వినియోగించుకొని బీమా తప్పనిసరిగా చేయించాలని అన్నారు. పారిశుధ్య కార్మికులకు రెగ్యులర్‌గా సమీపంలోనే ఆరోగ్య కేంద్రంలో అవసరమైన హెల్త్ చెకప్ చేయించాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. గ్రామాలలో ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో చెత్తను ఇంటి వద్దనే వేరువేరు చేయుట, తడి చెత్తతో ఎరువుల తయారీ, ఆదాయ ఎలా సమీకరించుకోవాలి వంటి అంశాలను కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. గ్రామాలలో సింగిల్ యూసెస్ ప్లాస్టిక్ నివారణకు కార్యాచరణ సిద్ధం చేయాలని, డిసెంబర్ నాటికి జిల్లాలో ఎక్కడ గ్రామాలలో సింగిల్ చేసేది ప్లాస్టిక్ ఉండటానికి వీలులేదని, రోడ్లపై ఎక్కడ ప్లాస్టిక్ చేత కనపడవద్దని కలెక్టర్ తెలిపారు. అనంతరం పారిశుద్ధ కార్మికులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో యూనిసెఫ్ శిక్షకులు కిషన్ స్వామి, ఫణీంద్ర, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, స్వచ్ఛ భారత్ మిషన్ మేనేజర్ రాఘువులు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక రుణ ప్రణాళిక రూ.13378.17 కోట్లు

## -ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి -కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతిపై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిమాట్లాడుతూజిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తి స్థాయిలో సహకరించాలని బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు,ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశంపై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.202425 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 నెల వరకు రూ. 11627.04 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు.అందులో భాగంగా వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 4829.61 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 2092.79 కోట్లు, విద్యా రుణాలకు రూ.17.11 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.166.21 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ. 4521.32 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 108.31 శాతం పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీపై శ్రద్ధ వహించాలని ఆదేశించారు.యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ప్రధాన మంత్రి స్వనిధి కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. అనంతరం 202526 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళికను రూ.13378.17 కోట్లతో కలెక్టర్ ఆవిష్కరించారు. వ్యవసాయ అవసరాల కోసం రూ.5157.33 కోట్లు ఎంఎస్ఎంఈ కింద రూ.3239.40 కోట్లు, విద్యా రుణాలు రూ.49.50 కోట్లు, గృహ రుణాలు రూ.310.50 కోట్లు, ఎగుమతి రంగాలకు రూ.6.40 కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాలు రూ.20.32 కోట్లు, పునరుత్పాదక ఇంధనం రూ.50.97 కోట్లు, ఇతర ప్రాధాన్యతా రంగానికి రూ.255 కోట్లు, మహిళా సంఘాల లోన్స్ 875 కోట్లు,ఇతర రంగాలకు గాను రూ.3413.75 కోట్ల రుణాలుగా బ్యాంకర్లు అందజేయాలని కోరారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం కోసం స్వీకరించిన దరఖాస్తులను బ్యాంకర్లకు పంపించడం జరిగిందన్నారు. ఈ దరఖాస్తులు అన్ని పరిశీలించి అర్హత గల లబ్ధిదారుల వివరాలు మూడు రోజుల్లోగా సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఆర్బీఐ అధికారి సాయితేజరెడ్డి, కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్స్, డిఎఓ భాగ్యలక్ష్మి, డిడబ్ల్యూఓ సరస్వతి, డిడి ఉద్యాన శాఖ శ్రీనివాస్, అడిషనల్ డిఆర్డిఏ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తాం

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

అకాల వర్షాల కారణంగా జిల్లాలో నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం పూర్తి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. అకాల వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బతిన్న పంట వివరాలను సేకరించి రైతులకు చెల్లించాల్సిన నష్ట పరిహారం పై నివేదిక అందించాలని మంత్రి వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాల కారణంగా ఏ రైతు నష్టపోకుండా ప్రభుత్వం తమ వంతు సహకారం అందిస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని మంత్రి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాలను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామాలు చలిగల్ మోరపల్లి బాలపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు ఉండాలని అన్నారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలిస్తున్నామని ప్రతిరోజు మిల్లులకు రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని తెలిపారు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత హామా లీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ డి ఎస్ ఓ .డి ఎం తహసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాల ద్వారా వృద్ధాశ్రమం నిర్వహణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**లక్షల రూపాయలతో వృద్ధాశ్రమం నిర్మాణం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పెద్దపల్లి జిల్లాలో వృద్ధాశ్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళా సంఘాలు పొదుపు తదితర విషయాలే కాకుండా సామాజిక సేవకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం 70 లక్షల రూపాయల ఖర్చుతో వృద్ధాశ్రమాన్ని నిర్మించామని ఆయన తెలిపారు. వృద్ధాశ్రమంలో నిరాదరణ లో ఉన్న 50 వయోవృద్ధులు మందికి ఆశ్రయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఈ ఆశ్రమాన్ని నిర్వహించటానికి జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు కోరగా అర్హతగల సంస్థలు ఏవీ రాకపోవడంతో జిల్లా మహిళా సమాఖ్య వారికి ఈ బాధ్యతను అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. వృద్ధాశ్రమాన్ని నిర్వహించడమే కాకుండా సంవత్సరానికి సుమారు ఆరు లక్షలు వృద్ధుల కోసం మహిళా సంఘం ఖర్చు చేయడానికి ముందుకు రావడం వారి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తుందని కలెక్టర్ అన్నారు. అనంతరం వృద్ధాశ్రమం నిర్వహణ విషయమై జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాలరావు తో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు స్నేహ కార్యదర్శి శోభ ,కోశాధికారి స్వప్న అవగాహన ఒప్పందం పై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.